


సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper




సంకలనం : తెలుగుదేశం పార్టీ

20 అక్టోబర్ 2022 గురువారం - అమరావతి

సంపుటి : 1 సంచిక : 243


# చంద్రన్నకు బ్రహ్మరథం



- సిఎం సీటులో కూర్చునే అర్హత జగన్‌కు ఉందా?
- బాబాయ్‌ని లేపేసి నారాసుర రక్తచరిత్ర అని రాస్తారా?
- సిబిఐ అధికారులను బెదిరించిన ఘనచరిత్ర ఆయనది
- 40నెలల పాలనలో 3వేలమంది రైతుల ఆత్మహత్యలు
- దోపిడీ బాగోతం బయటపడుతుందనే పవన్ అడ్డగింత
- టిడిపి అధినేత చంద్రబాబునాయుడు సింహగర్జన

4,5

# మహాపురుషుడి మైలురాళ్లు



## కులీ కుతుబ్ షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ

హైదరాబాద్ పాత నగరం అభివృద్ధికి
మౌలిక సదుపాయాల కల్పనకు
డెవలప్‌మెంట్ అథారిటీ
ఏర్పాటు చేసిన
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న


అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## మమత పథకం

వేసవి సెలవులలో కూడా
ప్రభుత్వ పాఠశాలల పేద
విద్యార్థుల ఆకలిని తీర్చడం
కోసం మధ్యాహ్న భోజనం
అందించారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్


ప్రపంచం నలుదెసలా తెలుగువాడు
ఎక్కడికి వెళ్లినా విజయకేతనం ఎగురవేయాలి.
అదే నా ఆకాంక్ష
#100YearsOfNTR #NTRLivesOn


మైనారిటీ డిక్లరేషన్ హామీలు
ఏమయ్యాయి జగన్‌రెడ్డి?
118
98.4% హామీల అమలు అంటే ఇదేనా?
తేది : 08-02-2018
స్థలం : నెల్లూరు జిల్లా, హసనాపురం
హామీ : ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు
నేడు
మూడున్నరేళ్లలో
ఒక్క బ్యాంకు కూడా
ఏర్పాటు చేయలేదు.
మైనారిటీలకు ధోకా ఇచ్చిన జగన్‌రెడ్డి

# సిఎం సీటులో కూర్చునే అర్హత జగన్‌కు ఉందా?



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - నర్సరావుపేట)

జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో రైతులంతా నాశన మయ్యారని తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలలో దెబ్బతిన్న పంట పొలా లను పరిశీలించేందుకు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు బుధవారం పల్నాడులో పర్య టించారు. చిలకలూరిపేట నియోజకవర్గం నాదెండ్ల, తూబాడు, నరసరావుపేట పల్నాడు రోడ్డు, రావిపాడు, నకిరేకల్లు మండలం కొండమోదు, పిడుగురాళ్ళు, దాచేపల్లి, ప్రాంతాల్లో చంద్రబాబునాయుడు సుడిగాలి పర్యటన చేశారు. అధిక వర్షాలతో తమకు జరిగిన నష్టాన్ని రైతులు చంద్రబాబుకు వివరించారు. పల్నా డు జిల్లాగా ఏర్పడిన తర్వాత తొలిసారిగా విచ్చేసిన జనం బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా చంద్ర బాబునాయుడు మాట్లాడుతూ... అధిక వర్షాలకు రైతు లు తీవ్రంగా నష్టపోయారు. ప్రతి పంటను పరిశీలిం చాను. పంట మొత్తం వర్షాలకు దెబ్బతింది. భారీ వర్షాలకు ప్రత్తి, మిరప రైతులు తీవ్రంగా నష్ట పోయారు. పల్నాడు జిల్లాలో2.52 లక్షల ఎకరాల్లో ప్రత్తి, 1.50 లక్షల ఎకరాల్లో మిరప పంటల సాగు ఉంది. మిరప, ప్రత్తి పంటలకు ఇప్పటికే ఎకరానికి 50 వేల నుంచి లక్ష రూపాయల వరకు ఖర్చు పెట్టారు. తాడేపల్లి ప్యాలెస్ లో ఉన్న ముఖ్యమంత్రికి ఈ పంట నష్టం పట్టడం లేదా? అసత్యాలు చెప్పడంలో జగన్ దిట్ట....రైతులను ఆదుకోవాలనే ఆలోచన జగన్ కు లేదు. ప్యాలెస్ లో కూర్చుని కులకడానికి కాదు మీరు సిఎం అయ్యింది? రైతులకు ఇంత నష్టం జరిగితే అధికారులుగాని, ఎమ్మెల్యే గాని రాలేదని అన్నారు.

## జగన్ కాలుపెడితే మటాషే!

రాష్ట్రంలో గత 40నెలల జగన్ పాలనలో 3వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. దేశంలో రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం మూడో స్థానంలో ఉంది. కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉంది. దేశంలోనే ఎక్కువ అప్పు ఉండే రైతులు మన రాష్ట్ర రైతులే. రైతులపై తలసరి అప్పు 2.45లక్షలగా ఉంది.

- బాబాయ్‌ని లేపేసి నారాసుర రక్తచరిత్ర అని రాస్తారా?
- సిబిఐ అధికారులను బెదిరించిన ఘనచరిత్ర ఆయనది
- 40నెలల పాలనలో 3వేలమంది రైతుల ఆత్మహత్యలు
- ఉత్తుత్తి బటన్ నొక్కడంకాదు... రైతులవద్దకు రండి!
- దోపిడీ బాగోతం బయట పడుతుందనే పవన్ అడ్డగింత
- టిడిపి అధినేత చంద్రబాబు సింహగర్జన

జగన్ ఎక్కడ అడుగు పెడితే అక్కడ మటాష్. జగన్ సిఎం అయిన తరువాత గుంటూరు జిల్లాలో ఆత్మ హత్యలు పెరిగాయి. ఈ ప్రభుత్వంలో మైక్రో ఇరిగేషన్ రావడం లేదు. ఎరువులు సకాలంలో రావడం లేదు. మోటార్లకు మీటర్లు పెట్టి రైతులకు ఉరితాళ్లు వేస్తున్నా డు. తెలంగాణ మీటర్లు పెట్టడం లేదు. ఎక్కడా లేని ఈ అతితెలివి నీకే ఎందుకు వచ్చింది జగన్? ఈ అతి తెలివి పార్టీని చిత్తు చిత్తుగా ఓడించి బంగాళాఖాతం లో కలపాలి. భారీ వర్షాలకు నష్టపోయిన ప్రతి ఎకరా పత్తికి 30వేలు, ప్రతి ఎకరా మిరపకు 50వేల పరిహా రం ఇవ్వాలి. మైక్రో ఇరిగేషన్ ద్వారా 90 శాతం సబ్సి డీ ఇచ్చిన ఘనత టిడిపిదే. టిడిపి హయాంలో ఇరిగే షన్‌పై 60వేల కోట్లు ఖర్చు పెడితే... ఇప్పుడు పోలవ రాన్ని గోదావరిలో కలిపేశారు. జగన్ ఎక్కడ నుంచి వచ్చాడు. రైతు కుటుంబం నుంచి కాదా? అమరావతి రైతులను కార్లు, బంగారం అని హేళన చేస్తారా? నాలుగేళ్లుగా రాష్ట్రంలో ఒక్కరికి ఉద్యోగం రాలేదు. నా జీవితంలో దాపరికం లేదు... అందుకే అన్ స్టాప బుల్‌లో అన్ని వివరించాను. రాష్ట్రాన్ని నెంబర్ 1 చేసేవరకు విశ్రమించను.

## ఉత్తుత్తి బటన్ నొక్కుడువల్ల ఎవరికి లాభం?

రైతులకు మేలు చేసే సిఎం రావాలి. జగన్ ఉత్తుత్తి బటన్‌తో ఎవరికీ లాభం లేదు. జగన్ పొట్ట అబద్ధాల పుట్ట. జగన్‌కు ధైర్యం ఉంటే రైతులకు ఏమి ఇచ్చావో ప్రతి గ్రామంలో బోర్డు పెట్టాలి. రైతులకు కట్టాల్సిన పంటల భీమా డబ్బులు కూడా కట్టని ప్రభుత్వం ఇది. మాపై కేసులు పెట్టడంపై పెట్టే శ్రద్ధ రైతులను ఆదు కోవడంపై పెట్టాలి. గతఏడాది మిర్చికి తామరపురు గువచ్చి పంటపోతే ఒక్కరైనా వచ్చిచూశారా? జగన్ పాలనలో ప్రజల అప్పులు పెరిగాయి. ఆదాయం పెర గలేదు. అప్పులుపెంచే ప్రభుత్వం మనకుఅవసర మా? ఈ ముఖ్యమంత్రి ప్రతాపం అన్నా క్యాంటీన్ లపైనా?

## దోపిడీ కప్పిపుచ్చుకోడానికే పవన్ అడ్డగింత!

పవన్ కళ్యాణ్ విశాఖ పట్నం వెళ్లే హక్కులేదా? మీ దోపిడీ, కబ్జాలు బయటపడతాయని పవన్‌ను అడ్డుకు న్నారా? రాజకీయపార్టీగా పవన్ కళ్యాణ్ వేరే కావ చ్చు... రాజకీయ పార్టీలకే దిక్కులేకపోతే ఇక ప్రజల సంగతి ఏంటి? ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే నేను ఆయనకు సంఘీభావం తెలిపాను. సైకో సిఎం నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందాం... అందరూ సహకరించా లని కోరుతున్నా. జగన్‌రెడ్డి తాటాకు చప్పుళ్లకు, అక్రమ కేసులు, దాడులకు నేను భయపడను. జగన్ మోహన్ రెడ్డి సైకో అనుకుంటే...ఆయన మరికొందరు కొత్త సైకోలను తయారు చేస్తున్నారు. అమరావతికి వెళ్లేట ప్పుడు నా కాన్వాయ్‌పై దాడి చేస్తే ప్రజాస్వామ్యం అన్నారు. నా ఇంటిపై ఎమ్మెల్యే దాడికి వస్తే వాళ్లు అపాయింట్మెంట్ కోసం వచ్చారు అని చెపుతున్నారు. టిడిపి కార్యాలయంపై దాడి చేసి ఏడాది అయ్యింది. ఇప్పటికీ చర్యలు లేవు.. డిజిపి సమాధానం చెప్పగల రా? వినుకొండలో రైతును చెప్పుతో కొట్టి తిరిగి ఆయ నపైనే కేసులుపెట్టి జైల్లో పెట్టిన గొప్ప ప్రభుత్వం ఇది.

## సునీత పోరాటం అభినందనీయం

వివేకా హత్యపై కన్న కూతురుగా తండ్రి హత్యపై ఒంటరి పోరు చేస్తున్న సునీతను అభినందించాలి. సిబిఐ దర్యాప్తు చేస్తుంటే వారిపైనే కేసులు పెట్టారు. ఇలాంటి పోకడ ఎక్కడైనా ఉందా? ఎవరైనా అడ్డంగా ఇలా చెయ్యగలరా? ఇప్పుడు సుప్రీం కోర్టులో మళ్లీ వివేకా హత్యపై విచారణ జరుగుతుంది. సునీత వాదన అంతా నిజమని సిబిఐ కూడా అఫిడవిట్ వేసింది. ఈ ముఖ్యమంత్రికి ఒక్క నిముషం అయినా ఆ సీట్లో కూర్చునే అర్హత ఉందా? వివేకా హత్య జరిగితే నారా సుర రక్త చరిత్ర అని రాసి నాకు మకిలీ అంటించే ప్రయత్నం చేశారు. నాది మీ మాదిరి హత్యలు చేసే చరిత్ర కాదు. ఎన్నికలకు ముందు జగన్ వివేకా హత్యపై జగన్ సిబిఐ దర్యాప్తు కావాలన్నారు...తరువాత సిఎం అయ్యాక సిబిఐ దర్యాప్తు వద్దన్నారు. ఆయన నిజస్వరూపమేమిటో రాష్ట్రం మొత్తం తెలిసిపోయింది. నాపై చేసిన తప్పుడు ఆరోపణలకు సిఎం సమాధానం చెప్పాలని చంద్రబాబునాయుడు డిమాండ్ చేశారు.



# ఎన్నికలు ఎప్పుడొచ్చినా వైసిపి భూస్థాపితం ఖాయం

- అసహనంతోనే టిడిపి కేడర్‌పై దాడులు
- కార్యకర్తలను వేధించే వైసిపి గూండాలను వదిలిపెట్టను
- తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు హెచ్చరిక

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - గురజాల)

ఈ రాష్ట్రానికి వైసిపి అనే వైరస్ పట్టింది... దానికి టిడిపినే వ్యాక్సిన్. ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైసిపి భూ స్థాపితం ఖాయమని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. గురజాలలో బుధవారం రాత్రి జరిగిన సభలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... మీటింగ్ దాదాపు 6 గంటల ఆలస్యమైనా కార్యకర్తల్లో ఉత్సాహం తగ్గలేదు. పల్నాడు మినీ మహానాడు నిర్వహించాలని అనుకున్నాం.... కానీ వర్షాల కారణంగా రైతులను పరామర్శించేందుకు నేనే ఇక్కడకు వచ్చానని అన్నారు. భారీవర్షాల కారణంగా మిరప, పత్తి పంటలకు వర్షాల కారణంగా గరిష్టంగా ఎకరాకు లక్ష రూపాయల నష్టం వచ్చింది. సిఎం తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుంటే బాధలు తెలియవు.... ఇక్కడికి వచ్చి రైతులతో మాట్లాడాలి. హుద్ హుద్ వస్తే తుఫాను వస్తే 24గంటల్లో నేను ప్రభావిత ప్రాంతానికి వెళ్లాను. ఈ సిఎం ఒక్క విపత్తుకు అయినా స్పందించాడా...పంట నష్టం పై చూడడానికి వచ్చాడా? గత ఏడాది మిర్చి పంటకు తెగులు వచ్చి తీవ్రంగా నష్టపోయినా పట్టించుకునే నాధుడే లేడన్నారు. పల్నాడు ప్రాంతంలో 157మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. దేశంలో రైతు ఆత్మహత్యల్లో ఎపి మూడవ స్థానంలో ఉంది. జగన్ మోసాలు చెయ్యడంలో దిట్ట... అబద్దాల పుట్ట. రాష్ట్రంలో రైతు వ్యతిరేక ప్రభుత్వం నడుస్తోంది. రైతులకు వచ్చే సబ్సిడీలు అన్నీ ఆపేశారు. స్కూళ్లలో నాడు నేడు అన్నాడు....కానీ ఫలితాలు మాత్రం దారుణంగా వచ్చాయి.

## అసహనంతోనే టిడిపి కేడర్‌పై దాడులు

ప్రజా వ్యతిరేకత పెరగుతుండటంతో ప్రతిపక్ష నేతలపై వైసిపి గూండాలు అసహనంతో దాడులకు దిగుతున్నారని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్ర బాబునాయుడు దుయ్యబట్టారు. ఈసారి ఓడిపోయాక జగన్ జీవితంలో ఎప్పటికీ సీఎం కాలేరని అన్నారు. జగన్ లాగా మీరు వ్యవహరిస్తే జైలుకు వెళ్లక తప్పదని పోలీసులను హెచ్చరించారు. వైసీపీ బెదిరింపులకు మేం భయపడం, ఏపీలో ఎవరికీ స్వేచ్ఛ లేదు, వైసీపీ అరాచకాలకు అడ్డుకట్టవేయాలని అన్నారు. వైసీపీ వైరస్ ను రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. టిడిపి కార్యకర్తలను వేధించే వైసీపీ నేతలను వదిలిపెట్టను, బాధితులకు అండగా ఉంటానని అన్నారు. మంత్రులు జగన్ కు పెంపుడు కుక్కల్లా పనిచేస్తున్నారంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ సీఎం కావడం వల్ల రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కిపోయింది. ఆయన సీఎం అవ్వడం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యమని అన్నారు.

## ప్రజలపై భారాలు వేయడమే ఆయనకు తెలుసు

జగన్ కు ప్రజలపై భారం వేయడం తప్ప.. మరేమీ తెలియదు, రాబోయే ఎన్నికల్లో సీఎం జగన్‌ను ప్రజలు ఇంటికి పంపించడం ఖాయమని అన్నారు. గడిచిన మూడున్నర ఏళ్లలో నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం కూడా రాలేదు, రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు ఎవరూ ముందుకు రావడంలేదని తెలిపారు. రాష్ట్రంలో ఎవరికి అన్యాయం జరిగిన టీడీపీ అండగా ఉంటుంది, మా మీద దాడులు చేస్తే ఖబర్దార్, మావారు కూడా తిరిగి దాడులు చేయడానికి వెనుకాడబోరని హెచ్చరించారు. అమరావతిని నాశనం చేశారు.. పోలవరాన్ని గోదావరిలో కలి పారు... ఇదే మూడున్నరేళ్లలో జగన్‌రెడ్డి సాధించిన అభివృద్ధి అని అన్నారు.

## అడుగడుగునా అధినేతకు నీరాజనాలు

నిర్ణీత సమయం కంటే 6గంటల ఆలస్యంగా రాత్రి 10.30గంటల ప్రాంతంలో గురజాల చేరుకున్న టిడిపి అధినేత చంద్రబాబునాయుడుకు పార్టీనాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. చంద్రబాబుని చూసేందుకు పిడిగురాళ్ల, దాచేపల్లి నుంచి గురజాలకు భారీగా కార్యకర్తలు, రైతులు తరలివచ్చారు. దారి పొడవునా చంద్రబాబుకు అపూర్వ స్వాగతం లభించింది. రాత్రి పదిదాటినా చంద్రబాబుని చూసేందుకు దారి పొడవునా మహిళలు రోడ్లవెంట నిలబడ్డారు. చంద్రబాబునాయుడును చూడగానే కార్యకర్తలు ఆనందంతో కేరింతలు కొట్టారు. ఉదయం 11 గంటల నుంచి నిరంతరాయంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పర్యటన కొనసాగింది. వర్షాలతో పంట నష్టపోయిన రైతులను పరామర్శిస్తూ.. వారికి ధైర్యం చెబుతూ చంద్రబాబు నాయుడు ముందుకు సాగారు. చంద్రబాబుకు అడుగడుగునా జనం నీరాజనాలు పలికారు. పల్నాడు కేంద్రమైన నరసరావుపేటలోనే దాదాపు నాలుగు గంటలపాటు చంద్రబాబు పర్యటన సాగింది.

# పల్నాడులో.. అధినేతకు అపూర్వ ఆదరణ



# అన్నదాతకు అండగా మన చంద్రన్న

















# రైతులపై దాడులకు ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి

**జగన్ అరాచకాలపై ప్రజలు తిరగబడేరోజు దగ్గర్లోనే**
**యుఎస్ఎ ఎన్ఆర్ఐ టిడిపి కోఆర్డినేటర్ కోమటి జయరాం**
**అమరావతిపై వర్జీనియాలో రౌండ్ టేబుల్ సమావేశం**




వర్జీనియా (చైతన్యరథం), అక్టోబర్ 19: అమరావతి రైతులపై దాడులకు ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని కోమటి జయరాం అన్నారు. వాషింగ్టన్ డిసి వర్జీనియాలో అమరావతి రాజధానికి సంఘీభావంగా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జయరాం మాట్లాడుతూ రాజధాని రైతులు శాంతియుతంగా, హైకోర్టు అనుమతితో పాదయాత్ర చేస్తుంటే సాక్షాత్తు ముఖ్యమంత్రే దాడులను ప్రోత్సహిస్తూ ఉద్దేశ్యపూర్వకంగా రహదారులను మూయించి వేస్తున్నారు. అధికారపక్షం అరాచకాలు చూసి ప్రజలు తిరగబడే రోజులు దగ్గరలోనే వున్నాయన్నారు. అమరావతి రైతుల పాదయాత్రకు వస్తున్న ప్రజాస్పందన చూసిన తరువాత పాలకపక్షంలో అలజడి మొదలైంది. పాదయాత్ర సజావుగా జరగటానికి సహకరించవలసిన అధికారపక్షం అడ్డంకులు సృష్టించడాన్ని జయరాం తీవ్రంగా ఖండించారు. న్యాయస్థానం ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేస్తూ అమరావతి రాజధాని నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని కోరారు.

మాజీ శాసనమండలి సభ్యులు వైవిబి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఉత్తరాంధ్రను జగన్ రెడ్డి దోపిడీ నుండి రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మంత్రులు, పార్లమెంట్ సభ్యులు పోటీపడి విశాఖను దోచుకుంటున్నారు. రాష్ట్రంలోని విచ్ఛిన్నకర శక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మిర్చియార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ రైతుల పాదయాత్ర చూసి ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. వాక్ స్వాతంత్ర్యం పౌరుల ప్రాథమిక హక్కు కాగా, జగన్ హయాంలో జీవించే హక్కునే హరించివేస్తున్నార న్నారు. వై.యస్ రాజశేఖర్ రెడ్డి, జగన్ రెడ్డి పాదయాత్రలు చేసినపుడు ఎవరు అడ్డుకోలేదు. విశాఖ ప్రాంతానికి రైల్వే జోన్, విశాఖ ఉక్కు, భోగాపురం ఎయిర్ పోర్ట్, సాగునీటి ప్రాజెక్టులపై దృష్టి పెట్టాల్సిన ప్రభుత్వం అమరావతి రాజధానిని నాశనం చేయడానికి పూనుకోవడం అత్యంత విషాదకరమని అన్నారు. ముందుగా నేతలు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం సేవ్ ఎపి బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు బి.వి రమణ, డి.వి శేఖర్, భాను ప్రకాష్ మాగులూరి, కొడాలి నరేన్, గౌతమ్ అమిర్నేని, రామ్ చౌదరి ఉప్పుటూరి, సత్యనారాయణ మన్నే, త్రిలోక్ కంతేటి, విజయ్ గుడిసేవ, కృష్ణ లాం, సుధా పాలడుగు, అనిల్ ఉప్పలపాటి, సుధీర్ కొమ్మి, రవి అడుసుమిల్లి, సాయి బొల్లినేని, శ్రీనాథ్ రావుల, సుష్మ అమృతలూరి, హనుమంతరావు వెంపరాల, మన్నవ వెంకటేశ్వరరావు, గుత్తా రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.




# లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరికలు



మంగళగిరి (చైతన్యరథం), అక్టోబర్ 19: యువనేత నారా లోకేష్ సమక్షంలో పలువురు దుగ్గిరాల గ్రామ వైసీపీ నాయకులు, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ భుక్య స్వర్ణా బాయి, వైసీపీ కార్యకర్తలు టిడిపిలో చేరారు. దుగ్గిరాల గ్రామానికి చెందిన వైయస్సార్సీపి ఎస్టీ నాయకులు,మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బుధవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని ఉండవల్లిలోని వారి స్వగృహంలో కలిసి తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. టీడీపీ లో చేరినవారిలో భుక్య స్వర్ణాబాయి, భుక్య బాపనయ్య నాయక్, షేక్ సాధిక్ బాబు, షేక్ జబిల్, తాడిబోయిన వంశీ, చుక్క శ్రీను, శివ, జయంత్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కేసంనేని శ్రీ అనిత, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు, దుగ్గిరాల గ్రామ పార్టీ అధ్యక్షులు కాకా బాబు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి తక్షణం రాజీనామా చేయాలి

- సుప్రీం వ్యాఖ్యలతో జగన్‌రెడ్డి సిగ్గుపడాలి
- వివేక హత్యకేసు జాప్యానికి కారణం జగన్‌రెడ్డి
- జగన్‌రెడ్డిని సీబీఐ విచారించాల్సిందే
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య



అమరావతి(చైతన్యరథం), అక్టోబరు 19: వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసు విచారణ విషయమై సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలకు జగన్‌రెడ్డి సిగ్గుతో తలవంచుకోవాలని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో అయ మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... వివేకానందరెడ్డి హత్య జరిగి 3 ఏళ్ల 7 నెలలైందని, ఈ కేసు విచారణలో జరిగిన జాప్యానికి, ఇతర అన్ని అవకతవకలన్నీ జగన్‌రెడ్డి పాత్రను ఎత్తిచూపుతున్నాయి. నిందితులను పట్టుకోలేకపోవడం, కేసు విచారణలో రాష్ట్రప్రభుత్వం సీబీఐకి సహకరించకపోవడం, ముద్దాయిలకు ఏపీ పోలీస్ వ్యవస్థ అండగా నిలవడం, సీబీఐ విచారణ కోరుతూ కోర్టులో వేసిన పిటిషన్‌ను వెనక్కు తీసుకోవడం వంటి ఘటనలన్నిటి వెనుక జగన్‌రెడ్డి ప్రమేయం స్పష్టమవుతోంది. ఈపరిస్థితుల్లో ఏమాత్రం నైతిక విలువలున్నా జగన్‌రెడ్డి తక్షణమే సీఎం పదవికి రాజీనామా చేయాలి. జగన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ఆటవిక, రాక్షస పరిపాలన రాజ్య మేలుతోంది. సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ జగన్‌రెడ్డి బాబాయ్ వివేకానందరెడ్డి హత్యకేసు విచారణపై నేడు స్పందించింది. హత్యకేసు ముద్దాయిలను పట్టుకోవాలన్న ఆలోచన ఏపీ ప్రభుత్వానికి లేదని వివేకా కుమార్తె సునీత పిల్ దాఖలుచేసింది. సదరు పిల్‌లో సునీత వెలిబుచ్చిన అనుమానాలన్నీ నిజమేనని సీబీఐ కూడా అఫిడవిట్ దాఖలు చేసింది. సాక్షుల్ని, దర్యాప్తు అధికారులను ఇబ్బందిపెట్టడం,అప్రూవర్ దస్తగిరిని వేటాడటం, అతని తమ్ముడిని కొట్టి కేసులు పెట్టడం, దస్తగిరి కుక్కను చంపడం,ఉద్దేశపూర్వకంగా అతని ఆర్థిక మూలాలను దెబ్బతీయడం నిజమేనని సీబీఐ అభిప్రాయపడింది.

## ఏమాత్రం నైతిక విలువలున్నా జగన్ రెడ్డి రాజీనామా చేయాలి

హత్యకేసు విచారణ ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగితే కేసుకొలిక్కిరాదని,అసలు ముద్దాయిలు బయటపడరని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించడంతో ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి సిగ్గుపడాలి. ఏమాత్రం నైతిక విలువలున్నా జగన్‌రెడ్డి తక్షణమే ముఖ్యమంత్రి పదవికి రాజీనామాచేయాలి. ఆపదవిలో క్షణం కూడా కొనసాగే అర్హత అతనికిలేదు.హత్యకేసులో అసలుముద్దాయిలు బయటపడకుండా వారిని కాపాడుతున్న అదృశ్యశక్తి మీరేకదా ముఖ్యమంత్రి గారు! వివేకా హత్య జరిగిన రోజు ఘటనాస్థలికివెళ్లిన సీఐ శంకరయ్య, సాక్ష్యాలు దొరకకుండా చేయడానికి సహకరించాడు. ఈ క్రమంలో పోలీస్‌శాఖ అతన్ని సస్పెండ్‌చేసింది. సీబీఐ విచారణ సమయంలో సీఐ శంకరయ్య 164సీఆర్ పీసీ స్టేట్‌మెంట్ ఇస్తానని చెప్పాడు. ఆనాడు డీజీపీగా ఉన్న గౌతమ్ సవాంగ్, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు సీఐ శంకరయ్యతో మంతనాలుజరిపడం నిజంకాదా? అతని సస్పెన్షన్ ఎత్తివేయడం, నిబంధనలకు విరుద్ధంగా అతనికి ప్రమోషన్ ఇచ్చి,కోరినచోట పోస్టింగ్ ఇవ్వడం వాస్తవంకాదా? హత్యకేసులో సాక్ష్యాలు తారుమారు చేయడానికి ప్రయత్నించిన వ్యక్తికి ఎవరైనా ప్రమోషన్ ఇచ్చి,కోరుకున్నచోట పోస్టింగ్ ఇచ్చి సత్కరిస్తారా? సీఐ శంకరయ్య హంతకులను పట్టుకు నేవారి తరపున పనిచేస్తాడా..లేక హంతకుల తరపునచేస్తాడా?కేసుని దర్యాప్తుచేస్తున్న సీబీఐ అధికారిపై పోలీస్ కేసుపెట్టి, అతన్ని తమ దారికి తెచ్చుకోవాలని ప్రభుత్వ పెద్దలు ప్రయత్నించింది నిజంకాదా?ఈ కేసులో ముఖ్యమంత్రి నేతృత్వంలో ముద్దాయిల్ని పట్టుకోవడానికి పాటుపడాల్సిన శంకరయ్య,తానే ముద్దాయిగా మారాడు. 164 సీఆర్ పీసీ స్టేట్‌మెంట్ ఇస్తానని సీబీఐకి శంకరయ్య చెప్పిన వెంటనే ముఖ్యమంత్రి భయపడలేదా?

## అన్ని వేళ్లు జగన్‌రెడ్డి వైపే చూపుతున్నాయి

వివేకా హత్యకేసు విచారణలోని ఘటనలన్నింటికీ కారణం ముఖ్యమంత్రేనని రూఢీచేస్తూ,అన్నివేళ్లు ఆయనవైపే చూపిస్తున్నాయి. వివేకా హత్యకేసు విచారణ ఇంతకాలం నత్తనడకన సాగడానికి ముమ్మాటికీ ముఖ్యమంత్రే కారణం. వివేకాహత్య కేసు విచారణను సీబీఐకి అప్పగించాలంటూ పిటిషన్ వేసిన జగన్ రెడ్డి, తరువాత దాన్ని ఎందుకు వెనక్కు తీసుకున్నాడు? ముద్దాయిలకు శిక్షపడే అవకాశం ఉందనే కదా పిటిషన్ వెనక్కు తీసుకుంది?అలాంటి వ్యక్తి ముఖ్యమంత్రా? ప్రజాస్వామ్యాన్ని కాపాడతాడా? ప్రజల్ని రక్షిస్తాడా?

## దస్తగిరికి కూడా మొద్దుశీను గతే పడుతుంది

అప్రూవర్‌గా మారిన దస్తగిరికి కూడా మొద్దు శీనుకు పట్టిన గతే పడుతుంది. పోలీస్ వారు కొత్త పెళ్లికొడుకులా చూసుకోవాల్సిన దస్తగిరిని, అతని ప్రాణాలను గాలికి వదిలేశారు. అతని ఐస్ ఫ్యాక్టరీకి కరెంట్ కట్ చేయడం,అతని తమ్ముడిని కొట్టి, అతనిపైనే కేసు పెట్టడం,అతని కుక్కను చంపడంఏమిటివన్నీ? డీజీపీగా బాధ్యతలు చేపట్టింది మొదలు, రాజేంద్రనాథ్‌రెడ్డి ఏనాడైనా ఈకేసు విచారణలో సీబీఐకి సహకరించారా? ఈ కేసు విచారణను ఈ రాష్ట్రంనుంచి మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని సీబీఐ కోరిందంటే ఎంతగా ముఖ్యమంత్రి దెబ్బకు భయపడి ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు. స్వతహాగా వైద్యురాలైన వివేక కుమార్తె సునీత తన తండ్రిని చంపినవారిని శిక్షించడం కోసం ఢిల్లీలో చెమటలు కక్కుతూ తిరిగిందంటే అందుకు కారణం ముఖ్యమంత్రి కాదా? ఒక అప్పియరెన్స్ కి (ఒక వాదనకి) రూ.50లక్షలు తీసుకునేంతటి లాయర్‌ని పెట్టుకునేంత ఆర్థిక స్తోమత, కేసులో ఏ5గా ఉన్న శివశంకర్ రెడ్డికి ఉందా? అదే న్యాయవాది తిరిగి ప్రభుత్వం తరుపున వాదిస్తాడు. అక్కడే అర్థమవుతోంది ముద్దాయిలకు ప్రభుత్వానికి ఉన్న అవినాభావ సంబంధమేంటనేది! సీబీఐ స్థానిక పోలీస్‌కు భయపడి వేరే రాష్ట్రానికి పోతామని చెప్పడం బహుశా దేశంలో ఇదే మొదటిసారి. రేపు కోర్టు ఆర్డర్ రాకముందే ముఖ్యమంత్రి తన తప్పులు ఒప్పుకొని రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాం. వివేకానందరెడ్డి చనిపోయిన రోజు బాబాయిని చంపారంటూ చంద్రబాబు, లోకేశ్‌ల గురించి జగన్‌రెడ్డి తన మీడియాలో నీచాతినీచంగా తప్పుడురాతలు రాయించాడు.అలాంటి వ్యక్తి ఒక్కసారిగా కోర్టులో తాను వేసిన పిటిషన్‌ను ఎందుకు వెనక్కు తీసుకున్నాడు? అంతా ముఖ్యమంత్రి కనుసన్నల్లో సాగిన మాయామశ్చీంద్ర వ్యవహారం. ఈ కేసులో సీబీఐ ముఖ్యమంత్రిని విచారించాల్సిందే. ఆయన్ని విచారించి తగిన సమాచారం రాబడితేనే కేసు ముగుస్తుందని వర్ల రామయ్య తేల్చి చెప్పారు.

# అరాచక పాలనలో మహిళలకు రక్షణ కరువు

**దివ్యాంగురాలిపై గ్యాంగ్ రేప్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం**

**టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిపాటి వెంకటరాజు**



అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 19: రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, అకృత్యాలు వైసీపీ ప్రభుత్వ శాంతిభద్రతల వైఫల్యాన్ని కళ్లకు కడుతున్నాయని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గోపాలపురం నియోజకవర్గ ఇన్ చార్జి మద్దిపాటి వెంకటరాజు పేర్కొన్నారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ న్యూడ్ వీడియోతో అడ్డంగా దొరికిన ధర్టీ ఎంపీ గోరంట్ల లాంటి వారిని జగన్‌రెడ్డి, పోలీసులు వెనకేసుకు రావడంతో తమనూ రక్షిస్తారనే ధీమాతో కిరాతకులు పేట్రేగిపోతున్నారు. కాకినాడలో నడిరోడ్డుపై దేవికహత్య, గుంటూరు జిల్లాలో వివాహితపై సామూహిక అత్యాచారం ఘటనలను మరువకముందే తూర్పుగోదావరి జిల్లాలో మరో ఘటన వెలుగు చూసింది. నల్లజర్ల మండలం ప్రకాశరావుపాలెంలో దివ్యాంగురాలిపై ముగ్గురు యువకులు అత్యాచారం చేసిన ఘటన బాధాకరం. మహిళలపై నేరాలు, ఘోరాలను అరికట్టే విషయంలో జగన్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యానికి ఇలాంటి వరుస ఘటనలే నిదర్శనం. ముఖ్యమంత్రి నివాసానికి సమీపంలో గ్యాంగ్ రేప్ ఘటన, దళిత యువతి రమ్య దారుణ హత్య, పాలడుగులో వివాహితపై అత్యాచారం ఘటనల్లో నిందితులను కఠినంగా శిక్షిస్తే ఇలాంటవి ఎందుకు జరుగుతాయి? మృగాళ్ల చేతిలో అన్యాయమైపోతున్న ఆడబిడ్డలకు ముఖ్యమంత్రి ఏం సమాధానం చెప్తాడు? తూర్పుగోదావరి జిల్లాలో దివ్యాంగురాలిపై అత్యాచారం చేసిన కిరాతకులను కఠినంగా శిక్షించాలని వెంకట్రాజు డిమాండ్ చేశారు.

# జగన్ సైకోపాలనలో రాష్ట్రంలో స్టేట్ టెర్రరిజం

- ప్రశ్నించిన 40 మందిని పొట్టనబెట్టుకున్న వైసీపీ
- 3 వేలకు పైగా టీడీపీ కార్యకర్తలపై అక్రమకేసులు
- ప్రజాస్వామ్య రక్షణకే చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల భేటీ
- బెదిరిపోయిన జగన్ మంత్రులు, ఎమ్మెల్యేల నోటికి పని చెప్పారు
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు



అమరావతి(చైతన్యరథం),అక్టోబరు 19:జగన్‌రెడ్డి, వైసీపీ ప్రభుత్వ దుర్మార్గాలు పెచ్చరిల్లి, రాష్ట్రంలో రాక్షపాలన శ్రుతిమించిందని తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యా లయం ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... ప్రజాస్వామ్య పరిరక్షణ, రాష్ట్ర క్షేమం కోసం చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల భేటీ జరిగింది. దానికే ప్యాంట్లు కొన్ని జగన్‌రెడ్డి పెంపుడు కుక్కలలు తడుపుకుంటున్నాయి. వైసీపీలోని కాపు మంత్రులు, ఎమ్మెల్యేలు పదవులనే బిస్కట్లకు ఆశపడి, ప్రజల సొమ్ము దిగమింగడం కోసం ఇష్టానుసారం మొరుగుతున్నారు. పాలకుల అవినీతికి వ్యతిరేకంగా పోరాడిన 40మంది టీడీపీ కార్యకర్తలను నడిరోడ్డుపై వేటాడి, వెంటాడి కిరాతకంగా హతమార్చారు. 3వేల మంది టీడీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులుపెట్టి జైళ్లకు పంపారు. వైసీపీప్రభుత్వ అరాచకాలు, దుర్మార్గాలు శృతిమించి పాకానపడ్డాయి. మంత్రులు, ప్రభుత్వం అవినీతిని బయటపెడుతున్న వారిని వేధించి, వెంటాడటమే లక్ష్యంగా జగన్‌రెడ్డి, అతని కేబినెట్ వ్యవహరిస్తోంది. జగన్‌రెడ్డి విసిరే బిస్కట్లకు ఆశపడి, కాపు వర్గానికి మంత్రులు, ఎమ్మెల్యేలు పెంపుడు కుక్క ల్లా మొరుగుతున్నారు. పార్టీలు, ప్రభుత్వంతో సంబంధం లేకుండా, ప్రజల కోసం పని చేసేవారిని కూడా ఇష్టానుసారం దూషిస్తున్నారు. వ్యక్తిగత విషయాలను ఎత్తిచూపుతూ, వారి పరువు, ప్రతిష్ఠలు మంటగలుపుతూ శునకానందం పొందుతున్నారు.

### ఏడాది క్రితం టీడీపీ కార్యాలయంపై దాడిచేసినవారిపై కేసు పెట్టారా?

జనసేన అధినేత, ఆ పార్టీ వారు చేసిన తప్పేంటో చెప్పండి? టీడీపీ కార్యాలయంపై,చంద్రబాబు ఇంటిపై దాడిచేసిన వారిపై చర్యలెక్కడ? జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్‌ను ప్రభుత్వం విశాఖపట్నంలో ఎందుకు నిర్బంధించిందో కాపు మంత్రులు, ఎమ్మెల్యేలు సమా ధానం చెప్పాలి. జనసేన కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి, ఎందుకు అరెస్ట్‌లు చేయించారో చెప్పాలి. ఆడా, మగా అనే తేడా లేకుండా చొక్కాలు పట్టుకొని ఈడ్చు కెళ్లి జైల్లోపెట్టేంత నేరం వారేంచేశారు? ఏడాదిక్రితం ఇదేరోజు మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంపై కర్రలు, కత్తులు, రాడ్లతో వైసీపీ గూండాలు, వీధిరౌడీల్లా వీరంగం వేసి దాడిచేశారు. అంత దురాగతానికి పాల్పడిన వారిపై ఈ ప్రభుత్వం ఒక్క కేసైనా పెట్టిందా? ఒక్కడినైనా అరెస్ట్‌చేసి, జైలుకు పంపిందా? దాడి సమయంలో పట్టుబడిన వ్యక్తిని పోలీసులకు అప్పగించి నా,ఇప్పటివరకు తీసుకున్న చర్యలు శూన్యం. మాచర్లలో నాపైనా, మాపార్టీ నేత బుద్దా వెంకన్నపైనా దాడి చేసిన వాడికి మున్సిపల్ చైర్మన్ పదవిచ్చి సత్కరించారు. ఆనాడు మాపై జరిగిన దాడి ఘటనకు సంబంధించిన ఫోటోలు, ఆధారాలు పోలీసులకు ఇచ్చినా వైసీపీ గూండాలపై చర్యలు తీసుకోలేదు. మాజీ ముఖ్యమంత్రి, ప్రధానప్రతిపక్షనేత చంద్రబాబునాయుడి ఇంటిపైకి జోగిరమేశ్ అనేవ్యక్తి తాగి దాడికి వెళ్తే,అతన్నేంచేశారు?. అతని వెంట వచ్చి నవందలాదిమందిలో ఒక్కరినైనా అరెస్ట్‌చేశారా? రాష్ట్రంలో ఒక్క వైసీపీ తప్ప, ఏ పార్టీ అయినా ఎన్న డైనా ఇలాంటిచర్యలకు పాల్పడిందా?పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని గూండాగిరీ, రౌడీయిజం చేసే వారు ఎన్నాళ్లు చేస్తారు?

### చంద్రబాబు ఇలానే చేసుంటే జగన్ రెడ్డి, అతని తొట్టిగ్యాంగ్ ఎక్కడుండేది?

చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నప్పుడు జగన్ రెడ్డిపై, వైసీపీవారిపై ఇదేవిధంగా దాడిచేయించి ఉంటే, వారంతా ఎక్కడుండేవారు? ఇప్పుడు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్న తొట్టి గ్యాంగ్ ఎక్కడ ఉండేది? ఏమయ్యేది? మేం ఆనాడు ఈ జగన్‌రెడ్డి మాదిరే దుర్మార్గంగా, రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించి ఉంటే, వైసీపీ, ఆ పార్టీలోనివారు నామ రూపాల్లేకుండా పోయేవారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడిన రాజకీయపార్టీ అధినేత ఏంచేయాలో, ఎలా నిలబడాలో, ఏం మాట్లాడాలో చెప్పేఅధికారం మీకు ఎవరిచ్చారు? ఇప్పటికే వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులపై ప్రజలు చీపుర్లు, చెప్పులతో తిరగబడుతూ, ఎక్కడికక్కడ సన్మానాలు చేస్తున్నారు. జనం దెబ్బకు భయపడే జగన్ అండ్ కో జనసేన అధినేతను లక్ష్యంగా ఎంచుకున్నారు. చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్ ని కలిసి, ప్రభుత్వ దుశ్చర్యలను తప్పుపట్టి, సంఘీభావం ప్రకటించిన వెంటనే తాడేపల్లి ప్యాలెస్ పునాదులు కదిలిపోయాయి. మంత్రులు, వైసీపీ ఎమ్మెల్యేల ప్యాంట్లు తడిసిపోయాయి. జగన్ రెడ్డికి, వైసీపీ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలైంది కాబట్టే, జగన్ రెడ్డి ఉస్కో అనగానే పెంపుడు కుక్కలు రోడ్ల మీదకు వచ్చి, అరవడం మొదలెట్టాయి. వారి కలయిక వైసీపీ పతనానికి నాంది. తాగి, ఊగి,వాగే దాడిశెట్టి రాజా, గంటకొట్టి, అరగంట వస్తావా అనే అంబటి, జగన్ రెడ్డి, చంద్రబాబు నాయుడిని అనేవాడా? ప్యాకేజీలు ఇవ్వడానికి జగన్ రెడ్డిలా చంద్రబాబు వద్ద అవినీతి సొమ్ము, వేల కోట్ల అక్రమార్జన లేదని తెలుసుకోరా.. రాజా! అక్రమార్జన, అవినీతి పునాదులపై పుట్టిన వైసీపీకి, ఆ పార్టీ నేతలకు జగన్ రెడ్డికి పవన్ కల్యాణ్, చంద్రబాబుల పేర్లు కూడా ఉచ్చరించే అర్హతలేదు.

### జగన్ రెడ్డి అవినీతిని ప్రశ్నిస్తూనే ఉంటాం

తాము ఎప్పుడూ జగన్ రెడ్డి అవినీతిని, దోపిడీని ప్రశ్నిస్తూనే ఉంటాము. విశాఖపట్నం కేంద్రంగా విజయసాయిరెడ్డి సాగించిన భూదోపిడీ గురించి, ఉత్తరాంధ్రలో మంత్రులు ధర్మాన, బొత్స, సీదిరి అప్పలరాజు, స్పీకర్ తమ్మినేనిలు సాగిస్తున్న భూకబ్జాలు, అరాచకాల గురించి ప్రశ్నించాము.. చేతనైతే, చేవఉంటే వాటికి సమాధానం చెప్పండి. మేం మీ అవినీతి గురించి ప్రశ్నిస్తుంటే దానికి సమాధానం చెప్పకుండా గర్జన అన్నారు. అదికాస్త తుస్సుమనేసరికి ఏం చేయాలో పాలుపోక పవన్ కల్యాణ్ ను నిర్బంధించారు. 2014లో తనకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇప్పించాలని పవన్ కల్యాణ్ కాళ్లుపట్టుకున్న కొట్టు సత్యనారాయణ, ఇప్పుడేదో మంత్రి పదవి ఉందికదా అని మిడిసిపడుతున్నాడు. నడమంత్రపు అధికారంతో ఎగిసిపడుతున్న వైసీపీ నేతలందరికీ త్వరలోనే రాష్ట్రప్రజలు చెప్పులతో కొట్టి సత్కారంచేయడానికి సిద్ధంగా ఉన్నారు. రాష్ట్రాన్ని దోచుకుంటున్న జగన్ రెడ్డి, విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, వై.వీ. సుబ్బారెడ్డిలది ఏ కలయిక? వారిది కాలుష్య కలయికా? లేక కాటికిపోయే కలయికా? తనకు రాజకీయభిక్ష పెట్టిన చిరంజీవి కుటుంబాన్ని హేళనచేస్తూ, పవన్ కల్యాణ్ ని విమర్శిస్తున్న కన్నబాబు, గుడివాడ అమర్నాథ్, ఇతరులందరూ జగన్ రెడ్డి విసిరే బిస్కెట్లకు ఆశపడే విమర్శలు చేస్తున్నారు. అరేయ్ అమర్నాథ్... నీ వయస్సు చంద్రబాబు అనుభవమంతలేదు, పవన్ కల్యాణ్ కాలిధూళికి కూడా నువ్వు సరిపోవని తెలుసుకో! అన్నం పెట్టిన ఇంటికే కన్నంవేసేలా అమర్నాథ్ ప్రవర్తిస్తున్నాడు.

### పేర్నినానికి వచ్చేఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావు

పనికిమాలిన నాని అలియాస్ పేర్నినానిని మొన్ననే జగన్‌రెడ్డి కేబినెట్ నుంచి ఫుట్‌బాల్‌ని తన్నినట్టు తన్నాడు. అయినా నానికి సిగ్గు, శరంలేవు. వచ్చే ఎన్నికల్లో నాని, బందర్ నియోజకవర్గంలో డిపాజిట్లు కూడా తెచ్చుకోలేడు. నానీకి ఆ నమ్మకం ఉంటే, తనతో పందేనికి రావచ్చు.ఎలాంటి పందేనికైనా తాను సిద్ధమే. వచ్చేఎన్నికల్లో బందర్‌లో పోటీ చేసే ధైర్యం నానీకి లేదు. తన కొడుకుని ఎన్నికల బరిలో నిలబెట్టాలని చూస్తున్నాడు. ఇలాంటి నీతిలేని వ్యాఖ్యలు మాట్లాడుతున్న వారంతా నిజంగా అసలు కాపులేనా? కాపులమని చెప్పుకుంటూ జగన్‌కు భయపడి, అతని అవినీతిలో భాగస్వాములై, రాష్ట్రాన్ని, నమ్ముకున్నవారిని సర్వనాశనం చేసిన ఆ వర్గ మంత్రులు, ఎమ్మెల్యేలు ఇప్పటికైనా కాస్త మానవత్వంతో ప్రవర్తిస్తే, జనంలో బతికిబట్టకడతారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అన్నిపార్టీలు,మేధావులు, ప్రజాసంఘాలు పోరాడాల్సిన సమయం ఆసన్నమైంది.ఆ క్రమంలోనే చంద్రబాబు అందరికంటే ముందు ఒక అడుగు ముందుకేసి పవన్ కల్యాణ్ తో భేటీ అయినట్లు బొండా తెలపారు.

## టిడిపి కార్యాలయంపై వైసిపి మూకలు దాడిచేసి..

# ఏడాదైనా చర్యలు తీసుకోకపోవడంపై నిరసన



అమరావతి(చైతన్యరథం), అక్టోబర్ 19: తెలుగు దేశంపార్టీ కేంద్ర కార్యాలయంపై వైసీపీ వైసిపి ముష్క రులు దాడికి పాల్పడి ఏడాదైనా ఇప్పటివరకు చర్యలు చేపట్టకపోవడాన్ని నిరసిస్తూ మంగళగిరిలోని తెలుగు దేశంపార్టీ కేంద్ర కార్యాలయం వెలుపల రహదారిపై నల్లజెండాలతో టిడిపి శ్రేణులు నిరసన ప్రదర్శన నిర్వ హించారు. పార్టీ కార్యాలయంపై దాడిచేసిన ముద్దా యిలను అరెస్టుచేయాలని, సిఎం డౌన్ డౌన్, డిజిపి డౌన్ డౌన్, ఫిర్యాదులపై పోలీసుల వైఖరి, సిగ్గుసిగ్గు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడుతూ... గత ఏడాది ఇదే రోజున వైసిపి దుం డగులు తెలుగుదేశంపార్టీ దేవాలయంపై రాళ్లు, కర్ర లు,కత్తులు, బీరు సీసాలతో విధ్వంసానికి పాల్పడ్డారని తెలిపారు. పార్టీ కార్యాలయంలో ముగ్గురిని తీవ్రంగా కొట్టారు. ఒకరు చావు అంచులవరకు వెళ్లివచ్చారు, అయినా పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేయలేదన్నారు. పోలీసుల నాయకత్వంలోనే ఈ దాడి జరిగింది. ఇంతవరకు ఒక్క ముద్దాయిని కూడా అరె స్టు చేయకపోవడం వెనుక అంతర్యమేమిటి? రాష్ట్రం లో ప్రజాస్వామ్య ఉందా, సాక్షాత్తు ముఖ్యమంత్రే ఒక ఫ్యాక్షనిస్టు, తమనేత ఏదో ఒక్కమాట మాట్లాడారని కార్యాలయంపై దాడిచేశారు, మూడేళ్లుగా ప్రతిపక్షనేత లపై అదేపనిగా బూతులు తిడుతున్న మంత్రులపై ఏంచర్యలు తీసుకున్నారు? జగన్‌కు ముఖ్యమంత్రిగా కొనసాగే నైతిక హక్కు లేదు.ఏడాదైనా ఒక్కరిని కూడా అరెస్టు చేయకపోవడం బాధాకరం. పార్టీకార్యాలయం పై ముద్దాయిలను అరెస్టు చేసి, హత్యాయత్నం కేసు నమోదు చేయాలి. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు.

### సజ్జల డైరక్షన్ లోనే దాడి: దేవినేని ఉమ

మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లా డుతూ సిఎం ఆదేశాలతో సజ్జల నాయకత్వంలో విజ యవాడ అవినాష్ మనుషులు, గుంటూరు నుంచి అప్పిరెడ్డి మనుషులు టిడిపి కార్యాలయం, విజయ వాడలోని పట్టాభి ఇంటిపై దాడికి తెగబడ్డారని అన్నా రు. పట్టాభి బిడ్డ, కుటుంబసభ్యులు ఇంట్లో ఉండగా అమానవీయంగా దాడిచేశారు. డీజీపీ కార్యాలయం కూతవేటు దూరంలో ఉన్న తమ కార్యాలయంపై దాడి జరగినందుకు ముఖ్యమంత్రి, డీజీపీ సిగ్గు పడాలి. ఈ ముఖ్యమంత్రికి పాలించే అర్హతఉందా? దాడిచేయించి పైశాచికానందం పొందారని దుయ్య బట్టారు. డీజీపీ ఏం చేస్తున్నారు? ఎస్పీ, విజయవాడ పోలీసు కమిష నర్ ఏం చేస్తున్నారు? రేపు అనేది ఒక టుంది. ఎవరు విధ్వంసానికి పాల్పడ్డారో, దగ్గరుండి వారిని ఎవరు పంపారో సంబంధిత పోలీసుల పేర్లు మాకార్యాల యంలో రాసిపెట్టిఉన్నాయి. వారిని వదలే ప్రసక్తిలేదు. రౌడీయిజంతో సిఎం జగన్మోహన్‌రెడ్డి ఎంతోకాలం పాలన సాగించలేరు. పోలీసులకు చిత్తశుద్ధి ఉంటే టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడిచేసిన వారిపై 120 బి కింద కేసు నమోదుచేసి అరెస్టు చేయాలి. డీజీపీ కార్యాలయాన్ని చంద్రబాబే కట్టారు.ఇంతవరకు ఎఫ్ఐ ఆర్ నమోదు చేయకపోవడం దారుణ మని దేవేనేని ఉమ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు టిడి జనార్దన్, పర్చూరి అశోక్‌బాబు, బచ్చుల అర్జునుడు, కొమ్మారెడ్డి పట్టాభి రామ్, ఆళ్ల గోపాలకృష్ణ, రాంభూపాల్‌రెడ్డి,చప్పిడి రాజశేఖర్, పిల్లి మాణిక్యాల రావు, సయ్యద్ రఫీ, గొట్టు ముక్కల రఘు రామరాజు, కోవెలమూడి రవీంద్ర, దేగల ప్రభాకర్, హైకోర్టు న్యాయవాది గూడపాటి లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

# యూఏఈలో ఘనంగా ఆంధ్ర ట్రినిటీ క్రైస్తవ వార్షికోత్సవం

### ముఖ్యఅతిథులుగా హాజరైన సూర్యారావు, రావి రాధాకృష్ణ





దుబాయ్ (చైతన్యరథం), అక్టోబర్ 19: గత 15 సంవత్సరాలుగా తెలుగు క్రైస్తవులు నిర్వహిస్తున్న ఆంధ్ర ట్రినిటీ క్రైస్తవ వార్షికోత్సవం దుబాయ్‌లోని సూడాని క్లబ్‌లో పాస్టర్ గొల్ల ఎలిశా అధ్వర్యాన ఘనం గా నిర్వహించారు. తెలుగు రాష్ట్రాలనుండి మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు , టిడిపి గల్ఫ్ విభాగం అధ్యక్షులు రావి రాధాకృష్ణ ముఖ్య అతిధులు విచ్చే శారు. ఈ సందర్భంగా మాజీమంత్రి సూర్యా రావు మాట్లాడుతూ దేశం కాని దేశానికి వచ్చి ఇక్కడ ఒక కమ్యూనిటీ ని స్థాపించి రెండువేలమందితో ఇంత ఘనంగా వార్షికోత్సవం జరుపుకోవడం ప్రశంసనీయ మన్నారు. దేవుడు మిమ్మల్ని చల్లగా చూడాలని, ఇదేవిధంగా ప్రతి సంవత్సరం ఇంకా ఘనంగా వేడు కలు నిర్వహించాలని ఆకాంక్షించారు. గల్ఫ్ టిడిపి అధ్యక్షులు రావి రాదా కృష్ణ మాట్లాడుతూ ఆంధ్ర ట్రినిటీ క్రైస్తవ సంఘానికి సంబంధించి ఎలాంటి సమస్యలు వచ్చినా మా యూఏఈ టిడిపి సభ్యుల సహకారం ఉంటుందని చెప్పారు. గతంలో కూడా యూఏఈ టిడిపి - ట్రినిటీ సంఘంతో కలిసి పనిచేశామని తెలిపారు. కోవిడ్ సమయంలో అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. ట్రినిటీ సభ్యులు ప్రతినెలా ఇరవై వేలరూపా యలను ఆంధ్ర ప్రదేశ్‌లో కష్టాల్లో ఉన్నవారికి పంపిం చడం అభినందనీయమని అన్నారు. యూఏఈ ప్రవా స టిడిపి వారు తయారు చేయించిన 2023 క్యాలెం డరును ఈ సందర్భంగా విడుదల చేశారు. ఈ కార్య క్రమంలో పాస్టర్ ఎలీషాతో పాటు బ్రదర్ క్రాంతి కుమార్, పాస్టర్ శ్యామ్యూల్, యూఏఈ టిడిపి నాయ కులు పాల్గొన్నారు.

### యూఏఈలో ప్రవాసీ టిడిపి సభ్యత్వ నమోదుకు శ్రీకారం

ఆంధ్ర ట్రినిటీ క్రైస్తవ సమావేశంలో ప్రవాసీ టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమ ప్రత్యేక స్టాల్ ని మాజీ మంత్రి సూర్యారావు, రావి రాధాకృష్ణ ప్రారంభించారు. ప్రవాసీ టిడిపి వారు గతంలో చేసిన సహాయ కార్యక్రమాల చిత్రాలతో ఎగ్జిబిషన్ ఏర్పాటుచేశారు. అతిధులు మాట్లాడుతూ టిడిపి మీద మమకారంతో స్వచ్ఛందంగా సభ్యత్వ నమోదు చేసుకోవడం చూస్తుంటే చంద్ర బాబు పాలనమీద ప్రవాసీయులు ఎంత ఆసక్తిగా ఉన్నారో తెలుస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో ప్రవాసీ టిడిపి యూఏఈ గల్ఫ్ కౌన్సిల్ సభ్యులు ఖాదర్ బాషా , యూఏఈ అధ్యక్షులు విశ్వేశ్వర రావు , వాసు పుడుపి రెడ్డి, రాజా రవికిరణ్, క్రాంతి కుమార్ , సింగిరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు .

# వాల్మీకి, బోయలకు జగన్ ద్రోహం

- ఏకసభ్య కమిషన్ ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలి
- మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు డిమాండ్



అనంతపురం, అక్టోబరు 19(చైతన్యరథం): రాష్ట్రంలోని వాల్మీకి/ బోయలను ఎస్టీల్లో చేర్చే అంశాన్ని అధ్యయనం చేయడానికి కొత్తగా ఏకసభ్య కమిషన్ నియామకం ద్వారా జగన్‌రెడ్డి ప్రభుత్వం బోయలకు తీరని అన్యాయం చేస్తోందని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లోని బింటోఒరియా, వాల్మీకి/ బోయలపై అధ్యయనానికి రిటైర్డ్ ఐఎఎస్ అధికారి శామ్యూల్ ఆనందకుమార్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేస్తూ, జగన్ సర్కారు ఉత్తర్వులు విడుదల చేయడాన్ని బుధవారం ఆయన ఒక ప్రకటనలో తీవ్రంగా తప్పుపట్టారు.కేంద్రంపై ఒత్తిడి తెచ్చి వాల్మీకి, బోయల చిరకాల వాంఛ నెరవేరేలా చూడాల్సిన సీఎం రాజకీయ కుట్రతో సమస్యను మరింత జటిలం చేస్తున్నారన్నారు. బోయల స్థితిగతులు తెలుసుకోవడానికి కొత్తగా కమిషన్ అవసరం లేదని పేర్కొన్నారు. దీని వల్ల సమస్య పరిష్కారం కాకపోగా 'రెడ్డొచ్చ మళ్ళీ మొదలెట్టు' చందంగా సమస్య తిరిగి మొదటికొస్తుందని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రొఫెసర్ సత్యపాల్ కమిటీతో ఈవిషయంపై శాస్త్రీయంగా అధ్యయనం చేయించి, అసెంబ్లీలో తీర్మానం చేసిన తరువాత కేంద్రానికి పంపినట్లు వివరించారు.

మూడున్నరేళ్లలో ఎప్పుడూ కేంద్రం వద్ద వాల్మీకి, బోయల ఎస్టీ అంశాన్ని కనీసం ప్రస్తావన కూడా చేయని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఏకపక్షంగా ఇప్పుడు ఏకసభ్య కమీషన్ నియమించడంపై కాలవ ఆగ్రహం వ్యక్తంచేశారు. కేంద్రంపై ఒత్తిడి చేయాల్సిన సమయంలో ఇలా కమిషన్ ను నియమించడం రాష్ట్రంలో ఉన్న లక్షలాది వాల్మీకి/ బోయల భవిష్యత్తుకు మరణ శాసనం రాయడమేనని మండిపడ్డారు. దీనివల్ల బోయ జాతికి జగన్ తీరని ద్రోహం చేస్తున్నారన్నారు. తక్షణ మే ఈ జి.ఓను ఉపసంహరించుకుని, కేంద్రంపై ఒత్తి డి తీసుకొచ్చి వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలోకి చేర్పించడానికి కృషి చేయకపోతే వాల్మీకుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది వాల్మీకి/ బోయల గొంతు కోస్తే చూస్తూ ఊరుకోమని,ఎలాగైనా తమ హక్కుల్ని సాధించుకుంటామని కావల శ్రీనివాసులు స్పష్టం చేశారు.

## అధికారంలోకి వచ్చిన వెంటనే...

# బిసి సాధికారితకు కమిటీ వేయండి!

**కులవృత్తిదారులకు చేయూతనివ్వాలి ● చంద్రబాబునాయుడుకు రమాదేవి లేఖ**



అమరావతి(చైతన్యరథం), అక్టోబర్ 19: వెనుకబడిన తరగతుల ప్రస్తుత సామాజిక ఆర్థిక స్థితిగతులను అంచనా వేయడానికి అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక కమిటీవేసి బిసి సాధికారితకు చర్యలు తీసుకోవాలని తెలుగుదేశంపార్టీ బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, రాష్ట్ర మహిళాకమిషన్ మాజీ సభ్యురాలు తమ్మిశెట్టి రమాదేవి టిడిపి అధినేత చంద్రబాబునాయుడుకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆమె చంద్రబాబుకు ఒక లేఖరాస్తూ బిసి సాధికారిత సాధనకు పలు సూచనలు చేశారు. అధికారులు, మేధావులతో ఒక కమిటీ వేయాలని,ఇందులో వెనుకబడిన తరగతుల పెద్దలను కూడా సభ్యులుగా చేర్చాలని అన్నారు.

**బిసి సాధికారితకు పరిశీలనలోకి తీసుకోవాల్సిన అంశాలు**

ఎ). వెనుకబడిన తరగతుల ప్రస్తుత జనాభా.

బి). ఏఏ ప్రాంతాలలో వారి జనాభా గణనీయంగా ఉంది. ఆ ప్రాంతాలలో విద్యా, వైద్య సౌకర్యాలు ఎలా వున్నాయి.

సి). వెనుకబడిన తరగతుల ప్రజలు ఎంతశాతం మంది ఇంకా కులవృత్తులలో ఉన్నారు.వారి సంవత్సర ఆదాయం ఎంత మేరకు ఉంది.

డి). కులవృత్తులను వదిలేసిన వారు ఏఏ రంగాలలో స్థిరపడ్డారు, వారి ఆదాయాలు ఎలా ఉన్నాయి.

పైన పేర్కొన్న అంశాలపై వచ్చే స్పష్టతతో వెనుకబడిన తరగతుల సాధికారితకు కృషిచేయాలి. ప్రభుత్వం ఏర్పాటైన ఆరునెలల్లో కమిటీవేసి నిర్ణీత సమయంలో నివేదిక తెప్పించుకోవాలి.

**వెనుకబడిన తరగతుల అభివృద్ధికి సూచనలు**

**1. నాణ్యమైన విద్య**

ఎ). వెనుకబడిన తరగతుల ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కార్పోరేట్ స్థాయి విద్యను అందించే ప్రత్యేక ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేయాలి. కళాశాలలో చదువుకునే వారికి అన్నిరకాల పోటీ పరీక్షల్లో నెగ్గే విధంగా ప్రత్యేక సిలబస్ బోధనాంశంగా ఉండాలి. వాటిలో వెనుక బడిన తరగతుల విద్యార్థులకు 50శాతం రిజర్వేషన్లు ఉండాలి.

బి). వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి సంస్థను ఏర్పాటుచేసి,ప్రతి ఇంజనీరింగ్ విద్యార్థినైపుణ్యం అభివృద్ధిచేస్తూ ప్రతి ఒక్క విద్యార్థికి పరిశ్రమలు, ఇతర పెద్ద సంస్థల్లో ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలి.

**2. కులవృత్తులు**

ఎ). కులవృత్తుల్లో కొనసాగుతున్న వారి కోసం గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసిన పథకాలు కాకుండా, వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపర్చడానికి కొత్త ఆలోచనలు చేయాలి. వారి ఉత్పత్తుల అమ్మకాలకు ఇప్పుడున్న ప్రభుత్వ వ్యవస్థలను సరళీకరించి, వాస్తవంలో వెనుకబడిన తరగతులకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలి. అలానే వారికి కావలసిన ముడి సరుకులు, పనిముట్లు తదితరాలను సమకూర్చుకోవడానికి కావలసిన ఆర్థిక సహాయం నూరుశాతం ప్రభుత్వమే కల్పించాలి. ప్రతివృత్తిని క్షుణ్ణంగా అధ్యయనం చేసి, అధ్యయన ఫలితాలను అమలుపరిచేలా చర్యలు తీసుకోవాలి.

బి). ముఖ్యంగా చేతి వృత్తుల వారి ఉత్పత్తులను ఎగుమతి చేసుకోవడానికి ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలి.

సి). వినియోగదారుల అభిరుచులకు తగ్గట్టుగా ఉత్పత్తులు నాణ్యమైనవిగా ఉండటానికి ఉత్పత్తిదారులకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలి. అంతేగాక నాణ్యమైన ముడి సరుకులు వారికి లభ్యమయ్యే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

డి). వెనుకబడిన తరగతుల మహిళల కోసం ప్రస్తుతం ప్రభుత్వాలు అమలు చేస్తున్న సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ కాకుండా ప్రభుత్వం ప్రత్యేక పథకాలు రూపొందించాలి. కులవృత్తిదారుల కుటుంబాల్లో స్త్రీలు కూడా పురుషులతో సమానంగా ఉత్పత్తిలో పాలు పంచుకుంటారు. వారి ఆరోగ్యం, చదువు, పోషణ కుటుంబానికి అత్యంత అవశ్యం. అందుకే వారికి ప్రత్యేక పథకాలు అమలుచేసేలా ప్రభుత్వం ఆలోచన చేయాలి.

# వైసీపీలో ప్రకంపనలు







- వైఎస్ వివేక హత్యకేసులో కీలక మలుపు
- బయటపడనున్న జగన్‌రెడ్డి బండారం
- వెలుగులోకి వస్తున్న జగన్‌రెడ్డి అరాచకాలు, అవినీతి
- సునీతారెడ్డి చెప్పినవన్నీ నిజాలేనని అంగీకరించిన సీబీఐ
- కేసు విచారణ మరో రాష్ట్రానికి బదిలీ చేయడానికి అంగీకరించిన సుప్రీంకోర్టు

(చైతన్యరథం డెస్క్ ప్రత్యేకప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్‌లో పెను సంచలనం రేపిన జగన్‌రెడ్డి బాబాయి, మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో వైసీపీ ప్రభుత్వం సహకరించడంలేదని స్పష్టమైపోయింది. ఈ కేసు విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేయడానికి సుప్రీంకోర్టు బుధవారం అంగీకరించింది. ఈ కేసుకు సంబంధించి ప్రభుత్వం వ్యవహరించే తీరు, పోలీసులు-నిందితులు కుమ్మక్కవడం, కేసు విచారణలో జాప్యం... మొదలైన విషయాలను వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె నర్రెడ్డి సునీతా రెడ్డితో పాటు సీబీఐ కూడా సుప్రీం కోర్టు దృష్టికి తీసుకువెళ్లింది. వీటన్నిటికీ తోడు బలమైన ఆధారాలను వారు కోర్టుకు సమర్పించారు. దీంతో వైసీపీలో ప్రకంపనలు మొదలయ్యాయి. పార్టీ ముఖ్యనేతలు భయాందోళనలకు గురవుతున్నారు. తన తండ్రి హత్యకేసును నీరుగారుస్తున్నారని, కేసు విచారణకు పోలీసులు, ప్రభుత్వం సహకరించడం లేదని, ప్రభుత్వం నిందితుల కొమ్ము కాస్తోందని సునీతారెడ్డి మొదటి నుంచి చెబుతున్నారు. ఈ హత్య కేసు విచారణలో జాప్యం జరుగుతోందని, త్వరగా న్యాయం చేయాలని ఆమె తొలి నుంచి పోరాడుతూనే ఉన్నారు. ఏపీ పోలీసులు సాక్షులను,చివరకు దర్యాప్తు చేసే సీబీఐ అధికారులను కూడా బెదిరిస్తున్నారని, అందువల్ల కేసు విచారణను ఏపీలో కాకుండా తెలంగాణలో గానీ, కర్ణాటకలోగాని జరిపించాలని ఆమె సుప్రీం కోర్టును కోరారు. ఈనేపథ్యంలో కేసు



విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని సునీతా రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులోని జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ కృష్ణ మురారిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారిస్తోంది.

## సీఐ సస్పెన్షన్ ఎత్తివేసి ప్రమోషన్

తొలుత సెక్షన్ 164కింద వాంగ్మూలం ఇవ్వడానికి అంగీకరించిన సీఐ శంకరయ్యపై సస్పెన్షన్‌ను ఎత్తివేశారని, అంతే కాకుండా ఆయనకు ప్రభుత్వం ప్రమోషన్ కూడాఇచ్చిందని ఆమె తరపు న్యాయవాది సుప్రీం కోర్టుకు తెలిపారు.దీంతో ఆసీఐ మాటమార్చి, వాంగ్మూలం కోసం సీబీఐ ఒత్తిడి తెస్తోందంటూ ఆరోపించినట్లు కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. సాక్షుల ప్రాణాలకు ప్రమాదం ఉందని కూడా తెలిపారు. సాక్షులపై ప్రైవేటు కేసులు పెట్టడంతోపాటు తప్పుడు సాక్ష్యం చెప్పమని పోలీసులు వారిని వేధిస్తున్నట్లు కోర్టు దృష్టికి తీసుకు వెళ్లారు. సీబీఐ అధికారులపై కూడా ప్రైవేటు కేసు పెట్టినట్లు తెలిపారు.కేసులో నిందితులుగా ఉన్న వారతా బెయిల్‌పై బయటకు వచ్చి సాక్షులను బెదిరి స్తున్నట్లు కూడా సునీత తరపున్యాయ వాది వాదించారు. ఇద్దరు నిందితులు అనుమానాస్పదంగా మృతి చెందినట్లు తెలిపారు. హైకోర్టు విశ్రాంత జడ్జి పర్యవే క్షణలో దర్యా ప్తు సాగాలని సునీత తరఫు న్యాయ వాది చెప్పారు. కాలపరిమితితో కూడిన విచారణ జరగాలని కోరారు.

## సునీత వాదనలతో ఏకీభవించిన సీబీఐ

దీనిపైన కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐకి సుప్రీం కోర్టు సూచించింది. సునీత పేర్కొన్న అన్ని అంశాలతో సీబీఐ దాఖలు చేసిన కౌంటర్‌లో ఏకీభవించింది. విచారణాధికారిపైనే నిందితులు కేసులు పెట్టారని సీబీఐ తెలిపింది. హత్య జరిగిన తర్వాత నిందితులు చెప్పినట్లుగా స్థానిక పోలీసులు వ్యవహరించారని, నిందితుల్ని విచారణ జరిపి, చార్జిషీటు దాఖలు చేయాల్సిన పోలీసులు.. చార్జిషీటు ఆలస్యం చేసి వారికి సహకరించారని సీబీఐ తన కౌంటర్లో పేర్కొంది.నిందితులు శివశంకర్‌రెడ్డి, ఉమా శంకర్‌రెడ్డి తరఫు న్యాయవాదుల వాదన లను కూడా ధర్మాసనం విన్నది. పిటి షనర్‌వాదనల్లో వాస్తవంలేదని వారు తెలిపారు.

## విచారణ ఏ రాష్ట్రానికి బదిలీ చేయాలి?

కేసును మరో రాష్ట్రానికి బది లీ చేయడానికి సుప్రీం అంగీకా రం తెలిపింది. ఏరాష్ట్రానికి బదిలీ చేయాలని కోరుకుంటున్నారో చెప్పమంది. తెలంగాణకు బదిలీ చేయవద్దని, కర్ణాటకకు బదిలీ చేయాలని సీబీఐ విజ్ఞప్తి చేసింది. తెలంగాణకు బదిలీ చేసినా పర్వాలేదని సునీతారెడ్డి తరపు న్యాయవాది తెలిపారు. విచారణ బదిలీపై పునరాలోచన చేయాలని నిందితుల తరఫు న్యాయవాదులు ధర్మాసనాన్ని కోరారు. దీనిపై సవివరమైన తీర్పు వచ్చే శుక్రవారం ఇస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ కేసును ఏ కోర్టుకు బదిలీ చేస్తారన్న విషయం సుప్రీం కోర్టు ఆ రోజు తెలిపే అవకాశం ఉంది.

## వైసీపీ నేతల్లో వణుకు

కోర్టు అభిప్రాయం తెలిసిన వెంటనే వైసీపీ నేతలకు వణుకు మొదలైంది. ఈ కేసు విషయంలో వారి ప్రమేయం, వారి అరాచకాలు వెల్లడవుతాయని భయం పట్టుకుంది. జగన్‌రెడ్డి అరాచకాలు ఒక్కొక్కటిగా జనం తెలుసుకుంటున్నారు. బాబాయి కూరులు, సునీత జగన్ బండారం ఇప్పటికే బయట పెట్టారు. ఆ తరువాత సొంత చెల్లెలు షర్మిల కూడా స్వయాన తన అన్న జగన్‌రెడ్డి అవినీతిలో, హత్యలు చేయించడంలో, వేధించడంలో, బెదిరించడంలో, మోసం చేయడంలో ఎంతటి ఘనుడో వివరించారు. ప్రతిపక్షాలు కాకుండా కుటుంబంలోని మనుషులే జగన్‌రెడ్డి తీరును ఎండగడుతున్నారు. సీబీఐ విచారణ లో,న్యాయస్థానంలో అన్నీ బట్టబయలైతే తమ పరిస్థితి ఏమిటని వైసీపీలోని నేతలు ఆలోచనలో పడ్డారు.

# కోర్టుకు వెళ్తే కానీ సంక్షేమ పథకాలు అందడం లేదు

- పైకి మాత్రం పార్టీలు, కులాలు చూడమంటున్నారు
- వైసీపీ నేతల వివక్షపై మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం
- కోర్టు ద్వారా కొందరు లబ్ధిదారులకు చేయూత పథకం



రాప్తాడు (చైతన్యరథం), అక్టోబర్ 19: కులం చూడం, మతం చూడం అంటూ సంక్షేమ పథకాలు అందరికీ ఇస్తామంటూ ఊదరగొట్టే వైసీపీ నాయకులు.. గ్రామాల్లో కొందరికి సంక్షేమ పథకాలు అందకుండా చేస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం తెలుగుదేశం పార్టీకి ఓటువేశారనో లేక టీడీపీ మద్దతుదారులనే ముద్రవేసి పథకాల్లో కోతపెడుతున్నారన్నారు. అందుకే తాము కోర్టుకు వెళ్లి ఆ పథకాలను లబ్ధిదారులకు అందించే ప్రయత్నం చేస్తున్నామని ఆమె వివరించారు. తాజాగా చెన్నేకొత్తపల్లి మండలంలో కొందరికి టీడీపీ ముద్ర వేసి గత రెండేళ్లుగా చేయూత పథకం అందకుండా చేశారు. వైసీపీ నాయకులకు, సచివాలయ సిబ్బందికి ఎన్నిసార్లు విన్నవించుకున్నా కనికరించలేదు. దీంతో మాజీ మంత్రి పరిటాల సునీత ఈ అంశంపై లబ్ధిదారుల తరుపున కోర్టులో పిటీషన్ వేశారు. కోర్టు విచారణ అనంతరం వారందరికీ సంక్షేమపథకాలు అందించాలని ఆదేశించింది. దీంతో ఆరు మంది లబ్ధిదారులకు ఒక్కో ఏడాదికి 18 వేల 750 రూపాయల చొప్పున మొత్తం 2లక్షల 13వేల రూపాయలను అందజేశారు. దీంతో లబ్ధిదారులు చెన్నేకొత్తపల్లి మండల టీడీపీ కార్యాలయంలో పరిటాల సునీతను కలిసి తమ సంతోషాన్ని, కృతజ్ఞతలను వ్యక్తంచేశారు. సంక్షేమ పథకాలు అందించకుండా ఇబ్బందిపెడితే ఎవరూ ఆందోళన చెందవద్దని కోర్టు ద్వారా అయినా సాధించుకుందామన్నారు. ఇక్కడ ఎవరూ తమ జేబులోంచి తీసి ఇవ్వడం లేదని.. అది ప్రజల సొమ్మని.. దీనికి పార్టీలు అట్టగడితే చూస్తూ ఊరుకో మన్నారు.



## ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకుందాం

రాయలసీమ పశ్చిమ నియోజకవర్గ పట్టభద్రల ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో చెన్నేకొత్తపల్లి మండల నాయకులతో మాజీ మంత్రి పరిటాల సునీత సమావేశమయ్యారు. మండలంలో డిగ్రీ చదివిన వారందరితో ఓటు హక్కు నమోదు చేయించాలని సూచించారు. టీడీపీ సానుభూతిపరుల ఇళ్లలో ఉన్న పట్టభద్రుల చేత ఓటు హక్కు నమోదుచేయించి వారిని మన పార్టీ అభ్యర్థికి ఓటు వేయించేలా చూడాల్సిన బాధ్యత నాయకులదేనన్నారు.ఈ ఎన్నికల్లో గెలుపు ద్వారా అధికారపార్టీకి బుద్ధిచెప్పాల్సిన అవసరం ఉందన్నారు.చదువుకున్న వారంతా ప్రభుత్వంపై ఎంత ఆగ్రహంగా ఉన్నారో చెప్పేందుకు ఈఎన్నిక వేదిక కావాలని సూచించారు.

# రైతులంతా పంట నష్టపోయి బాధల్లో ఉంటే అధికారులు ఏం చేస్తున్నారు?

- రైతులు ఈ ఏడాది కూడా వేరుసెనగ పంటను కోల్పోయారు
- నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందించాలి
- మాజీ మంత్రి పరిటాల సునీత డిమాండ్
- చెన్నేకొత్తపల్లి మండలంలో దెబ్బతిన్న పంటల్ని పరిశీలన





రాప్తాడు (చైతన్యరథం), అక్టోబర్ 19: భారీ వర్షాల కారణంగా రైతులంతా పంటలు కోల్పోయి అల్లాడుతుంటే.. వ్యవసాయశాఖ అధికారులు ఏం చేస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత ప్రశ్నించారు. శ్రీ సత్య సాయి జిల్లా చెన్నేకొత్తపల్లి మండలం, నాగసముద్రం గ్రామ పరిసరాల్లో అధిక వర్షాల వలన పాడైపోయిన పంటలను ఆమె పరిశీలించారు. స్థానిక టీడీపీ నాయకులు, రైతులతో కలసి దెబ్బతిన్న పంటల్ని చూశారు. చాలా మంది రైతులు పంట మొత్తం నష్టపోయామని.. కనీసం ఒక్కక రూపాయి కూడా వచ్చే పరిస్థితి లేదని పరిటాల సునీత దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు సాగుచేశారని.. పంటకోత దశలో కురిసిన వర్షాలతో వేరుసెనగ మొత్తం కుళ్లిపోయిందన్నారు. దీని వలన కనీసం పెట్టుబడి కాదు కదా.. ఒక్క రూపాయి కూడా దక్కే పరిస్థితి లేదన్నారు. జిల్లా వ్యాప్తంగా అకాల వర్షాలతో రైతులు వేసిన ప్రతి పంట నష్టపోయారన్నారు. ఉద్యాన పంటలతో ఇంకా ఎక్కువ నష్టం ఉందన్నారు. రైతులు ఇలా బాధల్లో ఉంటే వ్యవసాయ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పంట నష్టాన్ని అంచనా వేసి.. నష్టపోయిన రైతులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలోగా ఈ సారి కూడా రైతులకు మోసం చేయవద్దని సునీత విజ్ఞప్తి చేశారు.

జాతీయం
NATIONAL NEWS

# రికార్డు కనిష్ఠ స్థాయికి రూపాయి పతనం

## డాలర్‌తో పోల్చితే రూ.82.95కి దిగజారింది



ముంబై, అక్టోబరు 19: ఫారెక్స్ మార్కెట్లో రూపాయి ఇవాళ రికార్డు కనిష్ఠ స్థాయికి పడిపోయింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 71 పైసలు పతనమై రూ.82.95కి దిగజారింది. కొద్ది రోజులుగా రూపాయి పతనం కొనసాగుతోంది. దీంతో దేశం సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉందని ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కానీ, కేంద్రం మాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. దేశ ఆర్థిక వ్యవస్థకు వచ్చిన ముప్పేమీ లేదని చెబుతోంది.

డాలర్ బలపడటం వల్లే రూపాయి విలువ తగ్గుతోందని, రూపాయి మాత్రం పతనం కావడం లేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల చెప్పారు. కాగా, ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడం కోసం ప్రధాన దేశాల కేంద్ర బ్యాంకులన్నీ వడ్డీ రేట్లను పెంచు తుండటం రూపాయి మారకం విలువ రోజురోజుకు తగ్గిపోవడానికి కారణమని ఆర్థిక నిపుణులు అంచనా. రూపాయి బలహీన పడటంతో లాభాల్లో కొనసాగిన భారత స్టాక్ మార్కెట్లు మధ్యాహ్నం నుంచి నష్టాల బాటపట్టాయి.



## కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఖర్గే ఘన విజయం

న్యూఢిల్లీ, అక్టోబరు 19: కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికల్లో మల్లికార్జున్ ఖర్గే 6,825 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు. మొత్తం 9,385 ఓట్లు పోలవగా, ఖర్గేకు 7,897 ఓట్లు, ఆయన ప్రత్యర్థి శశిథరూర్‌కు 1,072 ఓట్లు వచ్చినట్లు కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎన్నికల అథారిటీ చైర్మన్ మధుసూదన్ మిస్త్రీ వివరించారు. 416 ఓట్లు చెల్లలేదని చెప్పారు. మల్లికార్జున్ ఖర్గే విజయం సాధించడంతో ఏఐసీసీ కార్యాలయం వద్ద సంబరాలు చేసుకున్నారు. మల్లికార్జున్ ఖర్గేకు శశిథరూర్ ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. నిజమైన పార్టీ పునరుద్ధరణ ప్రక్రియ ఈరోజుతో మొదలైనట్లు తాను నమ్ముతున్నట్లు శశిథరూర్ పేర్కొన్నారు. కొత్తగా అధ్యక్షుడిగా ఎన్నికైనఖర్గేకు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, పార్టీకి చెందిన ఇతర ప్రముఖులు అభినందనలు తెలిపారు. 24 ఏళ్ల తరువాత గాంధీ కుటుంబానికి చెందని ఖర్గే కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఎన్నికయ్యారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఈనెల 17న పోలింగ్ జరిగింది. ఆయా రాష్ట్రాల నుంచి బ్యాలెట్ పెట్టెలు న్యూఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి చేరిన తరువాత బుధవారం ఉదయం 11గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభించారు.

## నితీష్ ప్రభుత్వంపై హైకోర్టు అక్షింతలు

### మద్య నిషేధం అమలులో వైఫల్యం

పాట్నా, అక్టోబరు 19: బీహార్‌లో మద్యపాన నిషేధ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో వైఫల్యమైనందుకు నితీష్‌కుమార్ ప్రభుత్వంపై పాట్నా హైకోర్టు అక్షింతలు వేసింది. ఈ విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యం వహించడం వల్ల కల్తీ మద్యం చావులు, డ్రగ్స్‌కు అలవాటుపడేవారి సంఖ్య పెరగడం, సీజ్ చేసిన మద్యం బాటిళ్లను ధ్వంసం చేయకపోవడం వల్ల పర్యావరణ సమస్యలు తలెత్తుతున్నట్లు జస్టిస్ పూర్ణేంద్ర సింగ్ తెలిపారు. రాష్ట్రంలో మద్యం అమ్మకాలు,వినియోగంపై నితీష్ ప్రభుత్వం 2016లో నిషేధం విధించింది. ప్రొహిబిషన్ సంబంధించిన కేసులోగత ఏడాది నవంబరు నుంచి జైలులో ఉన్న నీరజ్ సింగ్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా న్యాయమూర్తి ఈ వ్యాఖ్యలు చేశారు.

## ఢిల్లీలో 53 లక్షలకు పైగా వాహనాల రిజిస్ట్రేషన్ రద్దు




న్యూఢిల్లీ, అక్టోబరు 19 : కాలుష్యనియంత్రణలో భాగంగా దేశ రాజధాని ఢిల్లీలో ఈ నెల 17 వరకు 53.38 లక్షల వాహనాల రిజిస్ట్రేషన్‌ను రవాణా శాఖ రద్దు చేసింది. అత్యధికంగా కాలుష్యాన్ని వెదజల్లే వాహనాలనే ఈ వేటు పడింది. ఈ వాహనాల్లో చాలా వరకు 15 సంవత్సరాలు పైబడిన పెట్రోల్ ఇంజిన్ వాహనాలు, పది సంవత్సరాలకుపై బడిన డీజిల్ ఇంజిన్ వాహనాలు ఉన్నాయి. 2018 నుంచి ఈ నెల 17 వరకు ఈ వాహనాల రిజిస్ట్రేషన్ రద్దు చేసినట్లు రవాణాశాఖ తెలిపింది.

రిజిస్ట్రేషన్లు రద్దయిన వాహనాలను ఇకపై ఢిల్లీ రోడ్లపై నడిపేందుకు చట్టబద్ధంగా అనుమతిఉండదు. ఈ రద్దు ఢిల్లీలో వాయు కాలుష్యం తగ్గడానికి, గాలి నాణ్యత పెరగడానికి ఉపయోపడుతుందని ఢిల్లీ రవాణా కమిషనర్ ఆశిష్ కుంద్రా చెప్పారు. రోడ్లపై రద్దీని తగ్గించడం, కొత్త వాహనాల కొనుగోలు పెంచేందుకు కూడా సహాయపడుతుందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. వాహనాలను నడిపేందుకు అథరైజ్డ్ సెంటర్ నుంచి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తీసుకునే సౌలభ్యం ఉన్నది. అయితే, ఇది ఖరీదైన వ్యవహారం. వెహికల్ స్క్రాపేజ్ పాలసీతో కొత్త వాహనాలు కొనుగోలు చేసేందుకు ప్రోత్సాహకాలు పొందే అవకాశం ఉంది. కాగా, జనవరి 31, 2022 నాటికి ఢిల్లీలో 13.4 మిలియన్ల వాహనాలు రోడ్లపై తిరుగుతుండగా, వాటిలో 7.8 మిలియన్ల వాహనాలు యాక్టివ్‌గా ఉన్నట్లు అధికారుల అంచనా.




# జిన్‌పింగ్ పాలనపై పెరుగుతున్నవ్యతిరేకత

## జీరో కోవిడ్ నిర్బంధంపై తీవ్ర నిరసనలు



బీజింగ్: బీజింగ్‌లో ఐదేళ్లకు ఒకసారి జరిగే జాతీయ కాంగ్రెస్ ప్రారంభానికి ముందు అక్టోబర్ 13న దేశంలో నిరంకుశ వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజలు నిరసన తెలిపినట్లు ప్రముఖ వార్తాసంస్థ జెనీవా డైలీ తెలిపింది. 20వ జాతీయ కాంగ్రెస్ సమావేశం ఫలితాలకు ముందు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు వ్యతిరేకంగా జరిగిన నిరసన... చైనా సమాజాన్ని, ముఖ్యంగా దాని క్రూరమైన జీరో-కోవిడ్ విధానం నేపథ్యంలో ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి, ఆగ్రహాన్ని కళ్లకు కట్టింది. బీజింగ్‌లో ఐదేళ్లకు ఒకసారి జరిగే జాతీయ కాంగ్రెస్ ప్రారంభానికి ముందు అక్టోబర్ 13న దేశ నిరంకుశ వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజలు నిరసన తెలిపారు. బీజింగ్‌లోని రింగ్ రోడ్ బ్రిడ్జి దగ్గర ఒక యువకుడు టైర్‌ను కాల్చివేసి నియంత, దేశద్రోహి జిన్‌పింగ్‌ని తొలగించాలనే రాసిన రెండు బ్యానర్లను వంతెనపై వేలాడదీసిన చిత్రాలను వి-చాట్‌లో ఫ్రీవీలింగ్ పద్ధతిలో పెద్దఎత్తున వైరల్ చేశారు. లాక్‌డౌన్‌లను ముగించాలని నిరసనకారులు పిలుపునిచ్చారు. మేము బానిసలుగా ఉండటానికి ఇష్టపడమని తెగేసి చెప్పారు. సమాజంలో పెరుగుతున్న అసంతృప్తికి చైనా జీరో-కోవిడ్ విధానం ఒక కారణంగా మారింది. అంతకుముందు షాంఘైలో జీరో-కోవిడ్ పాలసీ లక్ష్యాన్ని సాధించడానికి, కోవిడ్ పాజిటివ్ వచ్చిన వేలాది మంది ప్రజలు, వారి కుటుంబాలు.. పిల్లల నుండి వేరు చేయబడ్డారు. ది జెనీవా డైలీ కథనం ప్రకారం బాధిత కుటుంబాలకు అవసరమైన వైద్య చికిత్స, ఆహార సరఫరాలో జాప్యం నిత్య కృత్యంగా మారింది. చైనీస్ ప్రభుత్వం తన ఇంటర్నెట్ సెన్సార్‌ను ఉపయోగించి డజన్ల కొద్దీ బ్లాగర్లు, విద్యావేత్తలు, ఫాంగ్ బిన్, చెన్ క్యుషి, ప్రొఫెసర్ చెన్ ఝూవోజీ, చెన్ మెయి, కాయ్ వీ వంటి కార్యకర్తల గొంతునొక్కేసింది. ఏప్రిల్ 2020లో వుహాన్‌లో కోవిడ్ కారణంగా ప్రజల కథలు, ఇంటర్వ్యూలు, వ్యక్తిగత బాధలను పోస్ట్ చేసిన తర్వాత చైనా ప్రభుత్వం వారిని క్రూరంగా అణచివేసింది. ఐదేళ్లకోసారి జరిగే పార్టీ కాంగ్రెస్ ఆదివారం ప్రారంభం కావడంతో చైనా ఇప్పటికే అప్రమత్తమైంది. సమావేశంలో జిన్ పింగ్ మూడవసారి నాయకుడిగా కొనసాగాలని భావిస్తున్నారు.

# లంక మాజీ అధ్యక్షుడు గోటబయ రాజపక్సేకు సమన్లు

### మానవహక్కుల కార్యకర్తల అదృశ్యం కేసు



కొలంబో: 2011లో ఇద్దరు మానవ హక్కుల కార్యకర్తల అదృశ్యంపై శ్రీలంక మాజీ అధ్యక్షుడు గోటబయ రాజపక్సేకు సమన్లు పంపాలని శ్రీలంక సుప్రీంకోర్టు బుధవారం ఆదేశాలు జారీ చేసింది. గోటబయ రాజపక్సే రక్షణ కార్యదర్శిగా పని చేస్తున్న సమయంలో 2011 డిసెంబర్ 9న అదృశ్యమైన మానవ హక్కులు, రాజకీయ కార్యకర్తలు లలిత్ వీర్‌రాజ్, కుగన్ మురుగానందన్‌ల బంధువులు దాఖలు చేసిన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన తర్వాత ఈ ఉత్తర్వులు జారీచేసినట్లు న్యూస్‌వైర్ వార్తాసంస్థ పేర్కొంది. ఇద్దరు వ్యక్తులు అదృశ్యమైనప్పుడు రక్షణ కార్యదర్శిగా పనిచేసిన గోటబయను జాఫ్నా మేజిస్ట్రేట్ కోర్టు సెప్టెంబర్ 27న కోర్టుకు హాజరుకావాలని, సాక్ష్యాలను అందించాలని ముందుగా కోరింది. అయితే మాజీ ప్రెసిడెంట్ కోర్టు ఆదేశాలను పట్టించుకోలేదు. సాక్ష్యాలను అందించడానికి కోర్టుకు హాజరైతే తన ప్రాణాలకు ప్రమాదం ఉందని ఆయన అప్పట్లో చెప్పినట్లు న్యూస్‌వైర్ పేర్కొంది. మానవహక్కుల యాక్టివిస్ట్ ల అదృశ్యం కేసులో జాఫ్నా మేజిస్ట్రేట్ కోర్టు ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేయాలని కోరుతూ అతను అప్పీల్ కోర్టులో మోషన్ దాఖలు చేశాడు. తర్వాత అదృశ్యం కేసుపై తీర్పు వెలువడినప్పుడు గొటబయ శ్రీలంక అధ్యక్షుడిగా ఉన్నారు. అప్పట్లో రాజ్యాంగ అధికారాల కారణంగా అతను సమన్ల నుండి విముక్తి పొందాడు. కొంత కాలం క్రితం దేశంలో సంక్షోభం కారణంగా ఆయన తన పదవికి రాజీనామా చేసిన వెంటనే బాధిత కుటుంబం పిటిషన్ దాఖలు చేసింది. దీనిని విచారించిన సుప్రీంకోర్టు బుధవారం మాజీ అధ్యక్షుడు గోటబయ రాజపక్సకు కొత్త నోటీసు జారీ చేయాలని పిటిషనర్ల తరపు న్యాయవాదిని ఆదేశించింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను 2022 డిసెంబర్ 15వ తేదీకి వాయిదా వేస్తూ సుప్రీంకోర్టు నిర్ణయించినట్లు న్యూస్‌వైర్ నివేదించింది.

### యుకె నూతన అంతర్గత వ్యవహారాల

# మంత్రిగా గ్రాంట్ షాప్స్ నియామకం



లండన్: యుకె అంతర్గత వ్యవహారాల మంత్రిగా రాజీనామా చేస్తున్నట్లు సుయెల్లా బ్రేవర్‌మాన్ చెప్పిన కొన్ని గంటల తర్వాత ఆ స్థానంలో గ్రాంట్ షాప్స్‌ను నియమిస్తూ ప్రధాని లిజ్ ట్రస్ కార్యాలయం ధృవీకరించింది. లిజ్ ట్రస్ నూతన ఆర్థిక సంస్కరణలపై బ్రేవర్‌మాన్ కూడా తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ ప్రీమియర్ బోరిస్ జాన్సన్ అధ్వర్యంలోని రవాణా కార్యదర్శి గ్రాంట్ షాప్స్ ను ఈ ఏడాది వేసవిలో ప్రధాని బరిలోకి దించారు. పన్ను తగ్గింపులు, సమర్థ ప్రభుత్వాన్ని అందిస్తానని ఆయన వాగ్దానం చేశారు. కన్జర్వేటివ్ నాయకుడిగా సుదీర్ఘ కాలం కొనసాగినప్పటికీ సమర్ధ వంతమైన సంభాషణ కర్త, ప్రచారకర్తగా ఆయన బ్రిటన్ వాసులకు సుపరిచితుడు. మైఖేల్ గ్రీన్, కొరిన్నే స్టాక్‌హీత్, సెబాస్టియన్ ఫాక్స్ అనే మారుపేర్లను ఉపయోగించడం ద్వారా అతను తన కెరీర్‌లో వివాదాస్పదంగా మారాడు. అయితే ఆయన తనపై వచ్చిన విమర్శలను ఆ సమయంలో తీవ్రంగా ఖండించారు. కానీ 2015లో ఎంపీగా ఉన్నప్పుడు మారుపేరుతో వ్యాపారం చేసినట్లు అంగీకరించారు.

# సర్పంచుల నిధుల స్వాహాచేస్తున్న జగన్ ప్రభుత్వం

- సర్పంచులకు గెలిచిన ఆనందంలేకుండా చేశాడు
- టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మిడి సంధ్యారాణి



అమరావతి, అక్టోబరు 19( చైతన్యరథం): గ్రామ సర్పంచులకు గెలిచిన ఆనందం కొన్నాళ్లు కూడా లేకుండా జగన్ ప్రభుత్వం చేస్తోందని తెలుగుదేశంపార్టీ పోలిట్‌బ్యూరో సభ్యురాలు గుమ్మిడి సంధ్యారాణి మండిపడ్డారు. సర్పంచుల నిధులనువారి ఖాతాలో వేసిన మరుక్షణమే జగన్ ప్రభుత్వం స్వాహాచేయడాన్ని సర్పంచులు తీవ్రంగా నిరసిస్తున్నారని బుధవారం ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నరు.

జగన్ ప్రభుత్వం సర్పంచులకు నిధులు మంజూరు చేయకపోగా, కేంద్రం ఇచ్చిన నిధులను కూడా సర్పంచుల ఖాతాలలో ఉంచకుండా దొంగలించడాన్ని సర్పంచుల అందరూ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఏమీ చేయలేకపోతున్నామని బాధపడుతున్నట్లు పేర్కొన్నారు. సర్పంచుల ఖాతాలలో డబ్బును కరెంటు బిల్లులు కట్టడానికి తీస్తున్నామని సాకులు చెబుతున్న జగన్ ప్రభుత్వం, ఈరోజు మరల పంచాయితీలకు కరెంటు బిల్లుల మోత ఎందుకు పెట్టారని, బిల్లు కట్టమని ఎందుకు వేధిస్తున్నారని ప్రశ్నించారు. ప్రతి సంవత్సరం సర్పంచుల ఖాతాలలో వేయాల్సిన అభివృద్ధి నిధులను కరెంటుబిల్లుల పేరుతో ప్రభుత్వం స్వాహా చేస్తూ మళ్ళీ కరెంటుబిల్లులు వారికే పంపించడాన్ని ఏమనుకోవాలి అని అడిగారు. ఇది చాలా విచిత్రంగా, విడ్డూరంగా ఉందన్నారు.

### భిక్షాటన చేసుకోవలసిన వచ్చిందని మదనపడుతున్న సర్పంచులు

సర్పంచులకు గెలిచామనే ఆనందం కంటే భిక్షాటన చేసుకోవలసిన పరిస్థితి వచ్చిందని తీవ్రంగా మదనపడుతున్నట్లు తెలిపారు. గ్రామాలలో తాగునీరు గాని, విద్యుత్ సౌకర్యంగానీ, కాలువలు, రోడ్లు శుభ్రతగానీ ఏమీ చేయలేకపోతున్నామని సర్పంచులు వాపోతున్నట్లు తెలిపారు. పైగా ప్రజలు తమని నిలదీస్తున్నారని బాధపడుతున్నట్లు పేర్కొన్నారు. గడపగడపకు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వస్తే ఆ రోజు మాత్రమే గ్రామాలలో శుభ్రత పాటించి హడా విడి చేస్తున్న ప్రభుత్వం, గడప గడపకి అయిపోయిన వెంటనే ఆ గ్రామాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కానీ, నిత్యం అక్కడే ఉండే సర్పంచ్ ప్రజల వ్యతిరేకతను భరిస్తూ అభివృద్ధి చేయలేక సొంత డబ్బు ఖర్చు పెట్టుకోలేక సతమతమవుతున్నారని తెలిపారు. ఆర్థిక సంఘం నిధులను కూడా జగన్ ప్రభుత్వం వారికి చెప్పకుండా తీసేయడాన్ని దొంగతనమే అంటారని దుయ్యబట్టారు. గ్రామ స్వరాజ్యాన్ని నిలబెట్టేందుకు సర్పంచుల నిధులను వారి ఖాతాలలో వేయాలని గుమ్మిడి సంధ్యారాణి డిమాండ్ చేశారు.

---

# వైసిపి మంత్రుల కళ్లముందు ఓటమి భయం

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగేంద్రబాబు




విజయవాడ (చైతన్యరథం), అక్టోబర్ 19: జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో తెదేపా అధినేత చంద్రబాబు భేటీతో మతిభ్రమించిన వైకాపా నాయకులకు రాబోయే ఎన్నికల్లో ఓటమి కళ్లముందు కనబడుతోందని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్త నాగేంద్ర కుమార్(నాగబాబు) పేర్కొన్నారు. విజయవాడ ఆటో నగర్‌లోని తెలుగుదేశంపార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సజ్జల స్క్రిప్ట్ పట్టుకుని తాడేపల్లి ప్యాలెస్ పాలేర్ల మాదిరిగా వైసిపి మంత్రులు అంబటి,దాడిశెట్టి, గుడివాడ, పీకేసిన మంత్రులు పేర్ని, కన్నబాబు మీడియా ముందుకు వస్తున్నారని, వారి మాటలు దెయ్యాలు నోట వేదాలు వల్లిస్తున్నట్లుగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లలో కాపులకు 5శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందని అన్నారు. కాపు రిజర్వేషన్లను తీసేసిన వైకాపా అధినేత జగన్‌రెడ్డిని పల్లెత్తి మాట అనని కాపు మంత్రులకు చంద్రబాబు, పవన్‌ల భేటీపై విమర్శించే నైతిక హక్కు ఉందా అని నాగబాబు ప్రశ్నించారు.

# కొత్తరెడ్డిపాలెంలో బాదుడే బాదుడు

పొన్నూరు(చైతన్యరథం), అక్టోబర్ 19: పొన్నూరు నియోజకవర్గం చేబ్రోలు మండలం కొత్తరెడ్డిపాలెం గ్రామంలో బాదుడే బాదుడు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌కి గ్రామ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలు,పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు,భారీ పన్నుల గురించి గ్రామములోని ఇంటి ఇంటికి వెళ్ళి కరపత్రాలు అందజేసి సామాన్యులు ఏవిధంగా నష్టపోతున్నారు అనేది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎద్దసంఖ్యలో పాల్గొన్నారు..



## బి.వి ఆధ్వర్యాన ఎమ్మిగనూరులో బాదుడే బాదుడు



ఎమ్మిగనూరు (చైతన్యరథం) అక్టోబర్ 19: పెంచిన విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ బస్‌ఛార్జీలు, నిత్యావసరల ధరలు వెంటనే తగ్గించాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బివి జయనాగేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఎమ్మిగనూరు మండలంలోని ఎన్.నాగలాపురం గ్రామంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి టిడిపి జెండావిష్కరణ గావించి సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ రాష్ట్రంలో అధికార వైసిపి పార్టీ నాయకులు చేస్తున్న అరాచక పాలన గురించి గ్రామ ప్రజలకు వివరిస్తూ అధికార వైసిపి ప్రభుత్వం పెంచిన కరెంటు బిల్లులు తగ్గించాలని కోరుతూ గ్రామంలోని ప్రజలతో కలిసి కొవ్వొత్తులు, లాంతర్లతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నియంత పాలన సాగుతోంది

● జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ



విజయవాడ (చైతన్యరథం) అక్టోబర్ 19: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రజలు పడుతున్న ఇబ్బందులను, వారి సమస్యలను తెలుసుకునేందుకు పర్యటించే ప్రతిపక్షాలను నియంత్రిస్తున్నారని, అన్నం పెట్టే రైతులను క్షోభకు గురిచేస్తూ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగిస్తున్నారని జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ విమర్శించారు. బుధవారం ఉదయం 5వ డివిజన్ క్రీస్తురాజపురం ఎల్.ఐ.సి కాలనీలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సూచనలతో మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి గద్దె అనురాధ ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పేదలకు కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో ఎన్టీఆర్ జనతా వస్త్రాలు, పక్కా గృహాలు అందించారన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో పట్టణాలకు వచ్చే కార్మికులు, పేదల ఆకలి తీర్చాలనే ఉద్దేశ్యంతో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తే వాటిని మూసివేసిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు.

## పేదల పాలిట శాపంగా మారిన జగన్‌రెడ్డి పాలన



రాయదుర్గం (చైతన్యరథం) అక్టోబర్ 19: జగన్మోహన్ రెడ్డి విధ్వంసకర పాలన వల్ల ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు మండిపడ్డారు. బుధవారం ఉదయం ఆయన రాయదుర్గం పట్టణంలోని 7వ వార్డులో బాదుడే..బాదుడు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ అసమర్థత, అనుభవరాహిత్యం పేదలకు శాపాలుగా మారాయన్నారు. యథేచ్ఛగా పెంచిన పన్నులు, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయన్నారు. వీటివల్ల ప్రతి కుటుంబానికి నష్టం వాటిల్లుతోందన్నారు. తాజాగా పట్టణాల్లో విధించిన చెత్తపన్నుపై ప్రజలు ముఖ్యంగా మహిళలు తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారన్నారు. చెత్తపై పన్ను విధించిన ఇలాంటి చెత్త ప్రభుత్వాన్ని తామెన్నడూ చూడలేదని పలువురు మహిళలు కాలవతో తెలిపారు. జగన్‌రెడ్డి తుగ్లక్ చర్యల వల్ల రాష్ట్రం సర్వనాశన మవుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అన్నివర్గాల సంక్షేమానికి రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి చంద్రబాబు పాలన రావాలని అందుకోసం తెలుగుదేశం పార్టీని ఆదరించాలని కాలవ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, 7వ వార్డు ఇంఛార్జీ డబ్బిడి శివ, వార్డు కమిటీ సభ్యులు మెకానిక్ మల్లి, జిందే సత్తి, దుపద అశోక్, మురళి, 7వ వార్డు మాజీ కౌన్సిలర్ డబ్బిడి నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి పోరాళ్ల పురుషోత్తం, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు గాజుల వెంకటేశులు,నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు పూజారి తిప్పయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షుడు కడ్డిపూడి మహబూబ్ బాషా, జిల్లా రైతు ఉపాధ్యక్షుడు కాటా వెంకటేశులు, మండల కన్వీనర్ కురుబ హనుమంతు, మున్సిపల్ మాజీ వైస్ పర్సన్ ముదిగల్లు జ్యోతి, జిల్లా బిసి సెల్ కార్యదర్శి భజంత్రీ కృష్ణ, అన్నే బసవరాజు, కేపి దొడ్డి నాగరాజు, పరమేశ్రీ, నాయకుల తిప్పేస్వామి, జిల్లా మైనార్టీ సెల్ జీలాన్ , ఎస్సి సెల్ మల్లి, దాసరి సత్తి, అశోక్, జానకి రాము తదితరులు పాల్గొన్నారు.

## మూడేళ్లలో జగన్‌రెడ్డి ప్రభుత్వం చేసిందేమీ లేదు



జమ్మలమడుగు (చైతన్యరథం) అక్టోబర్ 19: మైలవరం మండలం నక్కొనిపల్లె పంచాయితీలో బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దేవగుడి భూపేష్‌రెడ్డి నిర్వహించారు. గ్రామంలోని యువకులు మహిళలు, నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ... వైసీపీ ప్రభుత్వం ఇటు రాష్ట్రంలోనూ గ్రామాలలోను చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. ముస్లింలకు ఇచ్చే దుల్హన్ పథకం ఆంక్షలు పెట్టడం శోచనీయమన్నారు. వద్దిరాల దగ్గర ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మిస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరం పూర్తవుతున్న దాని ఊసే పట్టించుకోవడం లేదన్నారు. 2024లో పార్టీ అధికారంలోకి రావడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. 2023లో జరుగు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల కోసం ఉద్యోగస్తులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున ఓటు నమోదు చేసుకొని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ గోవిందు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కొండయ్య యాదవ్, పాపిరెడ్డి రామ గోవిందు,, తిరుమల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మహేష్ రెడ్డి, రాంభూపాల్ రెడ్డి, సునీల్ రెడ్డి, చిన్నమద్దిలేటి, రాముడు నాయక్, ఓబులేసు, నాగరాజునాయక్, వెంకటస్వామి నాయక్, సుబ్బరాయుడు నాయక్, నడిపి ఓబులేసు, మేరీ, అంకాలు, బాలరాజు, శ్రీనివాసులు, భాస్కర్ రెడ్డి, వడ్డీ కేశవులు, రాయల్ కిరణ్, నెల్సన్ కుమార్, పి లీప్ సుబ్బరాయుడు, చిన్న, నవీన్ రాయల్, బూసి రెడ్డి, శ్రీనివాసులు, తలారి మహేష్, నాగరాజు, రాంబాబు, కిరణ్, సురేందర్ రెడ్డి, చెన్నయ్య, అంకాల్‌దాసి, కృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి, మహేంద్ర, పుల్లారెడ్డి, మస్తాన్, మల్లికార్జున్ రెడ్డి, లక్ష్మణ్ నాయక్, పెద్దిరాజు, రాజు, సాల్మన్, ప్రభాకర్, నాగేశ్వర్‌రెడ్డి, వీరారెడ్డి, రాజారెడ్డి, చంద్రమోహన్, జనార్దన్ రెడ్డి, పరమేశ్వర్రెడ్డి, సుధాకర్, రవి, గంగరాజు, నాగార్జున, గంగాధర్ రెడ్డి, అశోక్, రవి, పవన్ కుమార్ రెడ్డి, నారపరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, జయన్న, నీలకంఠారెడ్డి, రాముడు, శ్రీధర్ రెడ్డి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

## కొమ్మాలపాటి ఆధ్వర్యంలో టీడీపీలో చేరిక



పెదకూరపాడు (చైతన్యరథం) అక్టోబర్ 19: అమరావతి మండలం వైకుంఠపురం గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు కొమ్మాలపాటి శ్రీధర్ సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి పార్టీ కుండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 2024లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

# జగన్మోహన్‌రెడ్డి గోతుల పథకం అత్యద్భుతం

● నల్లిమిల్లి రామకృష్ణారెడ్డి వినూత్న నిరసన



**అనపర్తి (చైతన్యరథం) అక్టోబర్ 19:** జగన్మోహన్‌రెడ్డి గోతుల పథకం అత్యద్భుతంగా ఉందని, రాష్ట్రంలో ఏ రోడ్డు చూసినా గోతులేనని టీడీపీ ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం అనపర్తి గ్రామ పరిధిలో అధ్వాన్నంగా తయారైన సామర్లకోట - వేమగిరి కెనాల్ రోడ్ నీటి గుంతలలో కాగితపు పడవలు వదిలి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఏ రాహదారి చూసినా పరిస్థితి దారుణంగా ఉందన్నారు. జగన్మోహన్‌రెడ్డి గోతుల పథకాన్ని అత్యద్భుతంగా అమలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి ఎప్పుడూ రోడ్లపై రివ్యూ చేసిన వచ్చే మే నెల నాటికి అన్ని రోడ్లు పూర్తి అవ్వాలని చెబుతా ఉంటారు కానీ కనీసం గోతులు పూడ్చేలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. ముఖ్యంగా అనపర్తి నియోజకవర్గంలో అన్ని రోడ్లు కూడా దుర్భరమైన పరిస్థితికి వచ్చాయని, ముఖ్యంగా సామర్లకోట - వేమగిరి కెనాల్ రోడ్ మరింత దారుణంగా ఉందన్నారు. అనాడు టీడీపీ హయాంలో మంజూరు చేయించిన రూ.9కోట్ల నిధులను తానే సాధించానని స్థానిక ఎమ్మెల్యే గంగిరెడ్డి చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. గత మూడు నెలలు కిందట వేసిన రోడ్ నీళ్లలో కొట్టుకుపోతే మంజూరైన రూ.40లక్షల్లో రూ.20లక్షలు ఏమైయ్యాయని ప్రశ్నించారు. సోమేశ్వరం - రాజానగరం రోడ్ ఉంది బాలవరం ఎస్టీ,రాజాపురం వరకు ఎక్కడ చూసిన గోతులు మామైపోయాయని, నీతిమంతుడిని, నిజాయితీవంతుడిని చెప్పుకునే ఈ అనపర్తి అన్నా హజారే దానిపైన ఎందుకు విచారణ కోరడం లేదు లోపభూయిష్టంగా రోడ్ పనులు చేసిన కాంట్రాక్టర్‌పై ఎందుకు ఎంక్వారీ చేయించడం లేదు. నాణ్యతలేకుండా రోడ్లు వేయించిన అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు.ఈ నాలుగైదు రోడ్లు ఏవైతే సోమేశ్వరం - రాజానగరం రోడ్‌లో బలభద్రపురం లిమిట్స్‌లో కానీ, పొలమూరు - కొప్పవరం రోడ్‌లో కానీ ఇవి వేసిన నాలుగు నెలలకే అధ్వాన్నంగా తయారైనాయి. మరి వాటిపై చర్యలు తీసుకునే ధైర్యంలేదు ఈ నకిలీ మందుల గంగిరెడ్డి ఎందుకంటే కాంట్రాక్టర్లు దగ్గర పెద్ద ఎత్తున ముడుపులు తీసుకోవడంతో నిమ్మకునీరెత్తినట్లు ఉన్నారు. అదే విధంగా తక్షణమే కెనాల్ రోడ్‌ను బాగుచేయాలి, ప్రజల కంటి తుడుపు కోసం అబద్ధాలు చెప్పి నేషనల్ సర్ఫేస్ మినిస్టర్‌కి లెటర్‌లు ఇవ్వడం కాదు. దమ్ము, ధైర్యం ఉంటే ముఖ్యమంత్రి దగ్గరకు వెళ్ళి నిధులు మంజూరు చేయించాలి లేకపోతే ప్రజలకు క్షమాపణ చెప్పాలని నల్లమిల్లి రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దత్తుడు శ్రీను, తూర్పుగోదావరి జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు సిరసపల్లి నాగేశ్వరరావు, తూర్పుగోదావరి జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, తూర్పుగోదావరి జిల్లా తెలుగు రైతు కార్యదర్శి సుబ్బారెడ్డి, అన్నవరం దేవస్థానం మాజీ మెంబర్ దేవాదానరెడ్డి,రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీను,రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి సూర్యప్రకాష్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి భాస్కరరావు,మండల పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు బాబురావు,మాజీ ఎంపీటీసీలు ఓగిరెడ్డి రాధ, శ్రీను, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి, అనపర్తి నియోజకవర్గం ఛాంపియన్ అన్నవరం, సీతారామరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు వెంకన్నబాబు, ఈశ్వరరెడ్డి, తాతారెడ్డి, కృష్ణ, రామకాంత్, చిన్నబ్బు,సూర్య, నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీని, జనసేనను విమర్శించే అర్హత వైసీపీకి లేదు



**విశాఖపట్నం (చైతన్యరథం) అక్టోబర్ 19:** చట్టంలో ఉన్న ప్రత్యేక హెూదా,కడప ఉక్కు ఏర్పాటుపై ప్రశ్నించని వైసీపీ నేతలు చట్టంలో లేని మూడు రాజధానులు ఏర్పాటు గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని టీడీపీ నేత బాలిశెట్టి హరిప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నీతి నిజాయితీ నిబద్ధతల పాలనకు నిదర్శనమైన చంద్రబాబునాయుడు, ప్రగతికి పోరాడే పవన్ కళ్యాణ్‌ను నీతి లేని వైసీపీ నేతలకు విమర్శించే నైతికత లేదన్నారు. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... విశాఖ గర్జన విజయవంతానికి ఓర్వలేక కుల చిచ్చుతో జనసేనాని మంత్రులపై దాడి చేయించారని, 29 గ్రామాల కోసం తెదేపా ఉద్యమం చేస్తుందని, వైసీపీ 26 జిల్లాల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్ పాటు పడుతున్నారని మేయర్ సురేష్ బాబు,మైనార్టీ మంత్రి అంజాద్ బాషా పేర్కొనడం విడ్డురంగా ఉందని అన్నారు. వైసీపీ విశాఖ గర్జన ఫెయిల్యూర్ కప్పి పుచ్చాడానికే రోజా, జోగి మాటలతో జనసేనకులపై దాడి చేయించారనేది ప్రజలందరికీ తెలుసన్నారు. 26 జిల్లాల అభివృద్ధి గురించి మాట్లాడే మేయర్ మైనార్టీ మంత్రి ఏమాత్రం అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. కనీసం రోడ్ల పై గుంతలు పూడ్చలేని వైసీపీ నేతలారా నగర అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా..! అని సవాల్ విసిరారు. నీతి నిజాయితీ నిబద్ధతకు నిదర్శనమైన చంద్రబాబు,పవన్ కళ్యాణ్‌లను ప్రశ్నించే హక్కు నైతికత వైసీపీ నేతలు లేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,మంత్రులు నవరత్నాలు పేదలకు ఇళ్లులో భాగంగా గొప్పలు చెప్పారేకాని ఇంతవరకు అతి గతి లేదని విమర్శించారు. మూడు రాజధానుల నిర్మాణం అంటే ప్రజలు నమ్మడం లేదని, వైసీపీ కులమతాల చిచ్చు విశాఖ గర్జన అన్నారు. టీడీపీ జనసేన ఒక్కటైతే డిపాజిట్లు గల్లంతవుతాయని వైసీపీ నేతలకు భయం పుట్టుకుందన్నారు. పూర్తయిన టిడ్కో ఇళ్లు పంపిణీ చేయలేని ప్రభుత్వానివి కోతలే. వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మడం లేదు నివురు గప్పిన నిప్పులా దహించేస్తారని స్పష్టం చేశారు.

# నాగాయలంకలో ఓటర్ లిస్టు పరిశీలన



**అవనిగడ్డ (చైతన్యరథం) అక్టోబర్ 19:** నాగాయలంక మండలం నంగేగడ్డ గ్రామ సచివాలయంలో నియోజకవర్గ రైతు అధ్యక్షుడు బావిరెడ్డి వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మండలి ఉదయభాస్కర్ ఓటర్ పరిశీలన కార్యక్రమం చేపట్టారు. బూత్ 226, 227లలో ఓటర్ లిస్టు పరిశీలిస్తే.. చనిపోయిన వారు 23, స్వయంగా తొలిగించుకున్నవారు 7 మంది ఉన్నట్లు వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో 226 బూత్ కన్వీనర్ బావిరెడ్డి రవీంద్ర, 227 ఈవూరి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ పరిశీలన వేగవంతం చేయాలి : నిమ్మక జయక్రిష్ణ



**పాలకొండ(చైతన్యరథం) అక్టోబర్ 19:** తెలుగుదేశం పార్టీ పాలకొండ నియోజకవర్గం కార్యాలయంలో నియోజకవర్గం ఇన్‌చార్జ్ నిమ్మక జయక్రిష్ణ అధ్యక్షతన పార్టీ సమీక్షా సమావేశం జరిగింది. రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటను నమోదు చేయించుకోవాలని జయక్రిష్ణ కోరారు. టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున వ్యక్తిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శ్రేణులకు సూచించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఓటర్ పరిశీలన వేగవంతం చేయాలన్నారు. ఓటర్ జాబితాలను పరిశీలించి మార్పులు-చేర్పులపై స్థానిక అధికారులకు పిర్యాధు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు, మాజీ ఏఎమ్‌సీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, మండల అధ్యక్షులు గండి రామినాయుడు, మాజీ ఏరియా హాస్పిటల్ చైర్మన్ వెన్నపు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు కస్పా ఉమామహేశ్వరరావు, పార్లమెంట్ కార్యదర్శి పొన్నాడ నాగేశ్వరావు, సర్పంచ్ జాడ శ్రీధర్, సిరిపురపు జగదీ ష్, మాచర్ల నందీశ్వరరావు, యామక అప్పలనాయుడు, కోట సంగంనాయుడు, వాకముడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పతనం ప్రారంభమైంది

● అందుకే మంత్రులు పిచ్చికూతలు కూస్తున్నారు: కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం(చైతన్యరథం) అక్టోబర్ 19:** జగన్ పతనం ప్రారంభమైందని, అందుకే మంత్రులు పిచ్చికూతలు కూస్తున్నారని, ప్రజాస్వామ్య పరిరక్షణకు పవన్ కళ్యాణ్‌ను కలసి రావడం శుభపరిణాం అని, రాష్ట్రంలో అన్ని పక్షాలు రాష్ట్రం కోసం ముందుకు రావాలని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర కుమార్ కోరారు. ఈ మేరకు మచిలీపట్నంలో నిర్వహించిన మీడియాతో మాట్లాడిన ఆయన ఎన్నికలప్పుడు పొత్తులు గురించి పెద్దలు ఆలోచిస్తారని, వైజాగ్ దాడి విషయంలో వైసీపీకి ప్రజాస్వామ్యం గుర్తొచ్చిందా అని ప్రశ్నించారు. మా అధినాయకుడు ఇంటిపై జోగిరమేష్ దాడి చేసినప్పుడు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా? అని నిలదీశారు. టీడీపీ కార్యాలయంపై దాడిచేసినప్పుడు, నడిరోడ్డుపై టీడీపీ నాయకుల గొంతు కోసినప్పుడు, అక్రమంగా మాజీ మంత్రుల్ని అరెస్టు చేసినప్పుడు వైసీపీ నేతలకు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. కాకినాడలో జనసైనికుల మీద వైసీపీ ఎమ్మెల్యే దాడి చేసినప్పుడు, మచెర్లలో పట్టపగలు మాజీ ఎమ్మెల్యే బోండా ఉమ, న్యాయ వాది మీద దాడి చేస్తే మీకు ప్రజా స్వామ్యం గుర్తు లేదా అని ప్రశ్నిస్తున్నా అని కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ అరాచకాన్ని ఇప్పటి వరకు భరించామని, ఇంకా వైసీపీ ఆగడాలు భరించే పరిస్థితి లేదన్నారు. ప్రజల్లో ప్రభుత్వంపై తిరుగుబాటు మొదలైందని, రాబోయే రోజుల్లో వైసీపీకి వారి భాషలోనే సమాధానం చెబుతామని, మీ అవినీతిని సహించేది లేదని, అవినీతి నాయకుల బండారం బయిటపెడుతామన్నారు. పేర్నినాని తన ఆస్తులు కాపాడుకోవడానికి పవన్ కళ్యాణ్‌ని విమర్శిస్తున్నారని, ఎవరి బ్రతుకులు ఎంటో ప్రజలకు తెలుసునన్నారు. తండ్రి బ్రతికుండగానే తండ్రీ సీటుకు ఎసరు పెట్టిన వ్యక్తి పేర్నినాని కాదా? అని నిలదీశారు. రాత్రి కాంగ్రెస్ పార్టీని తిట్టి ప్రొద్దునే అదే పార్టీలో విప్‌గా పదవి తీసుకున్న విషయం మర్చిపోయారా? బందరు పోర్ట్ నిర్మాణం చేయకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న పేర్ని ఇప్పటి వరకు ఎందుకు రాజీనామా చేయలేదో చెప్పాలన్నారు. అధికారులు రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించకపోతే భవిష్యత్తులో వారు కూడా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. వైసీపీ ప్రభుత్వం మంత్రులు వళ్ళు దగ్గరపెట్టుకొని మాట్లాడాలి లేకపోతే ప్రజా తిరుగుబాటు తప్పదని కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

# అమరావతి రైతులపై దాడి హేయం



**అనకాపల్లి(చైతన్యరథం) అక్టోబర్ 19:** అమరావతి రైతులు పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి వైసీపీ ప్రభుత్వానికి వణుకు పుడుతుందని వారి పార్టీ శ్రేణులకు ఉసిగొలిపి కొన్ని ప్రాంతాల్లో దాడులు చేయించడం వైసిపి ధమనకాండకు నిదర్శనమని మాజీ శాసనమండలి సభ్యులు అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, తెలుగురైతు జిల్లా అధ్యక్షులు గొల్లవిల్లి శ్రీరామ్మూర్తి తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి దాడి ముసలి నాయుడులు జగన్‌రెడ్డి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. మూడు ముక్కల రాజధాని అధికారం శాసనసభకు లేదని తెలిసి కూడా జగన్ రెడ్డి వికేంద్రీకరణ పేరుతో మూడు ప్రాంతాల్లో ప్రాంతీయ, కుల విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఉత్తరాంధ్రలో భూదండాల దోపిడీ నుండి సంక్షేమ పథకాల కోతల నుండి ప్రజలపై వేసిన పన్నులు బాదుడు నుండి తన ముఠా అరాచకాల నుంచి ప్రజల దృష్టి మళ్లించే కుట్రలో భాగమేనని గుడివాడ, పాలకొల్లు, తణుకు, నిడదవోలు, రాజమండ్రిలో పేటీఎం బ్యాచ్‌లను ఏర్పాటు చేసి అమరావతి మహిళా రైతులపై వాటర్ బాటిల్స్ చెప్పులు, రాళ్ళు, కిరోసిన్, బాటిల్స్ వేసి అరాచకం భయాందోళన కలిగించి యాత్రను భగ్నం చేయడానికి పార్లమెంటు సభ్యుడైన మార్గాన భరత్ దగ్గర ఉండి పోలీసులు సహకారంతో దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని శ్రీరామ్మూర్తి అన్నారు. రాష్ట్రంలో అనేకమైన సమస్యలు ఉన్నప్పటికీ వైసిపి ప్రభుత్వం వాటిని గాలికి వదిలివేసి 1050 రోజులగా అమరావతి రైతులు చేస్తున్న పోరాటానికి సమస్యను పరిష్కరించవలసిన ప్రభుత్వం పాలకులు గర్జనల చేయడం బాధాకరమన్నారు. ప్రజా వ్యతిరేకతను ఎక్కడ చవి చూడవలసి వస్తుందో అన్న అందోళనతో జగన్ రెడ్డి ఉన్నారని నాగ జగదీష్ అన్నారు. అమరావతి రైతులకు ప్రజాస్వామ్యవాదులు అన్ని రాజకీయ పక్షాలు సంఘీభావం తెలుపుతున్నారని దీన్ని చూసి ఓర్వలేకే మాఫియా ముఠాలు పేటీఎం బ్యాచ్‌లను ఏర్పాటు చేసుకొని భగ్నం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని అన్నారు.

# భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి గెలిపించాలి

● ఆకేపోగు ప్రభాకర్ పిలుపు




**కోడుమూరు (చైతన్యరథం) అక్టోబర్ 19:** రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేయించు కోవాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఆకేపోగు ప్రభాకర్ కోరారు. బుధవారం గూడూరు పట్టణంలో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రచారంలో భాగంగా పలువురు ఉపాధ్యాయు లను ఆయన కలిశారు. పట్టభద్రులు అయినటువంటి వ్యక్తులు ఓటరు నమోదు చేసుకొని టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం ఉపాధ్యాయులను మరియు నిరుద్యోగులను మోసం చేసిందని, కాబట్టి ఉపాధ్యాయుల తరపున గొంతు వినిపించడానికి టీడీపీ అభ్యర్థిని గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ అధ్యక్షుడు గజేంద్ర గోపాల్ నాయుడు, విజయ రాఘవరెడ్డి, ఎమ్మెల్సీ ఓటర్ అబ్జర్వర్ కనకవీడు వీరయ్య చౌదరి పాల్గొన్నారు.

# అమరావతి రైతుల పాదయాత్రకు సంఘీభావం తెలపాలి



**రామచంద్రపురం (చైతన్యరథం) అక్టోబర్ 19:** అమరావతి రైతుల పాదయాత్రకు ప్రతి ఒక్కరూ తమ సంఘీభావం తెలపాలని టీడీపీ శ్రేణులకు ఇన్‌ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం సూచించారు. బుధవారం ఉదయం రామచంద్రపురం టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర కార్యదర్శి కాకినాడ రామారావు, నియోజకవర్గ ముఖ్యనాయకులు, మండలపార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వివేకా హత్య కేసును మరో రాష్ట్రానికి

# బదిలీకి సుప్రీం అంగీకారం

**న్యూఢిల్లీ(చైతన్యరథం) అక్టోబర్ 19:** : వివేకా హత్య కేసును మరో రాష్ట్రానికి బదిలీ చేయడానికి సుప్రీం అంగీకారం తెలిపింది. ఏ రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరుకుంటున్నారని ప్రతివాదులైన ఉమాశంకర్, గంగిరెడ్డిలను ప్రశ్నించిన సుప్రీంకోర్టు ప్రశ్నించింది. తెలంగాణ రాష్ట్రానికి బదిలీ చేయవద్దని సీబీఐ కోరింది. కర్ణాటకకు బదిలీ చేయాల్సిందిగా సీబీఐ అభ్యర్థించింది. తెలంగాణకు బదిలీ చేసినా పర్వాలేదని సునీతారెడ్డి తరపు లాయర్ తెలిపారు. వివేకా కేసు విచారణ జాప్యంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేస్తు సునీతారెడ్డి పిటిషన్ లో చేసిన వాదనలతో ఏకీభవించింది. వివేక హత్యకేసులో సునీతారెడ్డి పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. శుక్రవారం సవివరమైన ఉత్తర్వులు ఇస్తామని ధర్మాసనం తెలిపింది. హైకోర్టు విశ్రాంత జడ్జి పర్యవేక్షణలో దర్యాప్తు కొనసాగించాలని, కాలపరిమితితో కూడిన విచారణ జరగాలని, కేసులో ప్రధానంగా మూడు అంశాలు ఉన్నాయని సునీత తరపు న్యాయవాది కోర్టుకు విన్నవించారు. కేసులో రాజకీయ జోక్యం ఎక్కువగా ఉంది, స్థానిక ఎంపీ దర్యాప్తుపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నారని తెలిపారు. సాక్షులకు ప్రాణముప్పు ఉందని సునీత తరపు న్యాయవాది వాదించారు. ప్రైవేట్ కేసులు పెట్టి సీబీఐ విచారణాధికారిని కూడా భయపెడ్తున్నారని, విచారణ ప్రారంభమయ్యాక ఇద్దరు నిందితులు అనుమానాస్పదంగా మృతి చెందారని తెలిపారు. కేసులో సస్పెండైన సీఐ.. ప్రభుత్వంలో పదోన్నతి పొందారు.. ఆ తర్వాత ఆయన మాటమార్చారని సునీత తరపు న్యాయవాది పేర్కొన్నారు.